మద్రాసు రేసులు
1945-46
8-12-45
శనివారము
తిరువాన్కూరు కప్

ఆంధ్రపత్రిక.

The Andhra Patrika, Madras. | Regd. No. 1118. Vol 32. TUESDAY. 4th December, 1945. No. 204. వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

అర్జున బ్రాండ్ శేలా జోడు
[illegible] వాతము, [illegible] కావలిక్యాగుల కన్నులో [illegible] లేని విధ్య. ఒక [illegible] బ్యాగులో అందంగా [illegible] బడినది. 2 (2-28)
MITTRA & CO., Limited.
AMRITSAR (Punjab)

పర్షియాలో రష్యాకు అనుకూలమైన ప్రభుత్వం?

గవర్నర్ కేసీ మహాత్మునిసంభాషణ

ఆదివారంనాడు తిరిగి సమావేశమైనారు

పెద్ద పెద్ద ఆలోచనలు జరుగుతున్నవని ఊహలు

కలకత్తా, డిసెంబరు 2: గాంధీమహాత్ముడున్ను, బెంగాల్ గవర్నరు ఆర్ జి. కేసీయున్ను మళ్లీ యీ సాయంత్రం కలుసుకున్నారు. నిన్నటి విశేష ఇవ్వాళ సాయంత్రం 6.30 కు గాంధీజీ గవర్నమెంటు హౌసుకువచ్చారు. ఆయనవెంట ప్యారీలాలు, సుధీర్ ఘోషు, వచ్చారు.

మహాత్ముడూ, కేసీ గంటన్నరసేపు మాట్లాడుకున్నారు. నిన్న సేడు మొత్తం 185 నిమిషాలు సంభాషణ నడిచింది. నేడు గవర్నరుభార్య మహాత్ముని దర్శనం చేసింది.

రెండు రోజులుగా మూడు గంటల పైచిలుకు సంభాషణ దేన్గురించి జరిగిందో తెలియదు. నేటితో సంభాషణలు పూర్తయినవో లేక యింకా జరుగునో అదీ తెలియదు.

ఇంత దీర్ఘ సంభాషణలు జరుగుచున్నందున బెంగాలు రాజకీయ పైదీల విషయం సహితంగా సమస్త విషయాలూ మాట్లాడుకొని ఉంటారని అధికార వర్గాలలో భావిస్తున్నారు.

గాంధీమహాత్ముని నల్లటిరంగు కారులో ముందట కాంగ్రెసు త్రివర్ణపతాకం యెగురుతూండగా నూరేళ్లనాటి పాత గవర్నమెంటుహౌసు ఉత్తరపు ద్వారంలో 6-25 కు ప్రవేశించింది. ఇవ్వేళ కూడా సంభాషణలు జరుగుతున్నట్లు కొద్ది మందికిమాత్రమే తెలుసును. గాంధీజీ లోనికి పోతుండంగా ఒక్క పత్రికా విలేఖరితప్పితే అక్కడెవరూ లేరు.

ఆశయుల సంభాషణ ఫలితంగా బెంగాల్ ప్రస్తుత సమస్యలు గొప్పగా పరిష్కారం కాగలవని సోడేపూర్ ఆశ్రమం కాంగ్రెసు బృందాల్లో యీ సాయంత్రం యింతెకుముందు అనుకొంటున్నారు.

కేసీతో మంతనమైనతర్వాత గాంధీజీ కారులో బిషప్ హౌసుకువెళ్లి మున్న మొన్నటివారాలా కలకత్తా బిషపున్నూ, ఇండియా మెట్రపాలిటనుగారు ఉన్న డాక్టరు ఫాన్ వెస్ట్‌కాట్టుగారిని చూచారు. అక్కడినుంచి సోడేపూర్ ఆశ్రమానికి తిరిగి చేరుకున్నారు.

మహాత్మునికి మోటారు గండం తప్పింది

కలకత్తా, డిసెంబరు 2: గాంధిమహాత్ముని నిన్న మోటారుగండం తప్పింది. గాంధీజీ కారున్ను మిలిటరిట్రక్కున్ను ఢీకొని నుజ్జుకావలసినవి కాని మిలిటరి డ్రైవరు సమయస్ఫూర్తివలన ప్రమాదం తప్పింది. మారిగ్రాం టైల్వేస్టేషన్ సంచి మహాత్ముడు పొరకూపురు ట్రంకురోడ్డు మీదుగా సోడేపూరు ఆశ్రమానికి పోతుండగా యిది జరిగింది. సాధారణంగా యీ రోడ్డుమీద ఎక్కువగా మిలిటరీకాన్వాయిప్పటే జాస్తిగా ఉంటుంది. సమయానికి మిలిటరి ట్రక్కు తప్పకుండె.

మహాత్ముడు బసచేస్తున్న సోడేపూరు కు కలకత్తానుంచి ప్రత్యేకం అరగంట అరగంటకూ బస్సు నడుపుకున్నారు. ఏరైలు చూచినా జనం ఎక్కిడి తొక్కిడిగా ఉంటున్నారు.

బెహరాన్ మేయరుగా సోవియట్ పక్షపాతి

బ్రిటన్, అమెరికా సూచనలకు రష్యా తిరస్కారం

[యునైటెడ్ ప్రెస్]

లండన్, డిసెంబరు 2: సోవియట్ ప్రభుత్వానికి సౌకర్యాలు ఇవ్వడానికిపర్షియన్ ప్రభుత్వం ఇష్టపడుతున్నట్లు టెహరాన్ వార్తలు తెలియజేస్తున్నవి. ఇటివల లో ప్రదర్శించిన పట్టుదలను వదలివేసి, పర్షియన్ ప్రభుత్వం రష్యాతో రాజీపడ్డానికి అవలంబిస్తుందనడానికి ఒకనిదర్శనం సైతం కనబడుతున్నది.

సోవియెట్ అనుకూలవాది అయిన మహమ్మద్ నారిమాన్‌ను ప్రధాని హకీమి టెహరాన్ మేయర్‌గా నియమించడమే నిదర్శనం. ఇందువల్ల ప్రస్తుత పర్షియన్ మంత్రివర్గంలో ప్రధానమైన మార్పులు రావచ్చు. సోవియెట్ ప్రతికూల వాదులందరూ ప్రభుత్వం నుంచితొలగిపోవచ్చు.

బ్రిటను, అమెరికాలు కేవలం రాజకీయ సహాయాన్నిమాత్రమే తమకు ఇవ్వగలవని పర్షియన్ ప్రభుత్వవర్గాలవారు నమ్మి, ఈ కొత్త విధానాన్ని అనుసరించదలచి వుంటారు.

రష్యా సమాధానం

వచ్చే జనవరి 1 వ తేదీలోపుగా పర్షియాలోని విదేశసేనలన్నిటినీ ఉపసంహరించాలని అమెరికా చేసిన సూచనను నిరాకరిస్తూ రష్యన్ ప్రభుత్వం అమెరికాకు సమాధానం పంపింది. నమ్మదగిన రాజకీయవర్గాల ద్వారా ఈ వర్తమానం తనకు తెలుస్తున్నట్లు అమెరికన్ అసోసియేటెడు ప్రెసు విలేఖరి వ్రాస్తున్నాడు.

బ్రిటిషువారి లేఖకు కూడా రష్యా ఇదేమాదిరి సమాధానం పంపినదని ఇదే తావున తెలుస్తున్నది. రష్యనులు తెమసేనను ఖాళీచేసినా, చేయకపోయినా, అమెరికామాత్రం తన సేనను పర్షియానుంచి 1946 జనవరి 1వ తేదీలోపుగా ఖాళీచేస్తుందని అంటున్నారు.

ఇరాన్ సరిహద్దులో కుర్దులు తిరుగుబాటుకు సన్నద్ధులవుతున్నట్లు వర్తమానం తెలిసి ఇరాన్ భయపడుతున్నది. కుర్దీలు అయుధధారులవుతున్నారట కుర్దీలు, అర్మేనియనులను ఎదుర్కొనేవారే.

మాస్కో రేడియో వ్యాఖ్యాత వివరణ

లండన్, డిసెంబరు 2: పర్షియన్ ప్రభుత్వానికి రష్యాపంపిన లేఖద్వారా ఉత్తర పర్షియాలో రష్యన్ పరిస్థితి, స్పష్టపడిందని మాస్కోరేడియో వ్యాఖ్యాత హోప్ టన్ ప్రకటిస్తున్నాడు.

ఇలేదు ఇంకా ఈ విధంగా కూడా తెలియజేస్తున్నాడు.

"పర్షియా అంతరంగిక వ్యవహారాలలోగాని, రాజకీయ సమస్యలలోగాని సోవియటు సాయుధ దళాలు ఇదివరకెన్నడూ జోక్యం కలిగించుకోలేదు; ఇక ముందున్నదీ కలిగించుకోవు. 1942 లో బ్రిటన్, రష్యా, అమెరికాలమధ్య జరిగిన త్రైరాజ్య ఒడంబడికే మరతులను రష్యా తు. చ. తప్పకుండా పాటిస్తూనే వచ్చింది. ఐతే పర్షియాయేమీ అంగుళం భిన్నంగా ప్రవర్తించింది. ఉత్తరపర్షియాలో ప్రారంభిస్తాన జాతీయ ప్రజాస్వామ్య ఉద్యమం కేవలం పర్షియా అంతరంగిక సమస్య అనే సోవియటు యూనియన్ అభిప్రాయం. ఆ ఉద్యమంలో ఆ ప్రాంతంలోని సోవియట్ ప్రతినిధులకుగాని, సమాధిపతులకుగాని ఏవిధమైన సంబంధమూ లేదు. పర్షియాయేతర రష్యా కనబడుతున్న స్నేహపాత్రపరిని పర్షియన్ అభివృద్ధి నిరోధక వర్గాలవారు బుద్ధిపూర్వకంగా తప్పుడుగా ప్రకటిస్తున్నారు."

సుభాసబోస్

జపానువారి గౌరవము

(ఓరియంటల్ ప్రెస్)

లక్నో, డిసెంబరు 2: జపానులో జనరల్ టోజో అధ్యక్షతను వహించిన రోజులలో జపానీయులు చాలామంది ఆజాద్ హింద్ గవర్నమెంటు అధిపతి సుభాస చంద్రబోసుతో "తమవంటి వాయకుడు మాకు ఉంటే మా స్థితి ఇంకొకవిధముగా ఉండేది" అనే వారన్న రెండు ప్రభుత్వాలతో సంబంధము ఉన్న అధికారులు తెలియజేసినారు.

కలకత్తాలో సంభవించే కాకతాళీయం

దేశనాయకులకూ వైస్రాయికీ లభించే అవకాశం

స్టేట్స్‌మన్ పత్రిక హితవు

కలకత్తా, డిసెంబరు 2: కలకత్తాలో పరిష్కారం దగ్గర పడేయెడల సద్భావం మన్నుతుందనుకో వచ్చునంటూ స్టేట్స్‌మన్ పత్రిక నేటి సంపాదకీయంలో యిలా వ్రాసింది.

"కలకత్తాలో యీ వారం కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డున్నూ, కార్యసంఘమున్నూ సమావేశమౌతున్నవి. మరి నాలుగైదు రోజుల్లో వైస్రాయి వస్తున్నాడు. ఒకదానిమీద ఒకటిగా యివన్నీ ఒకసారి రావడంవలన అవకాశం ఒకటి యేర్పడుతున్నది. యీ సావకాశం వినియోగపడుతుందని విశ్వసిస్తున్నాము. ఏకాలమైన ఇందరు ప్రసిద్ధులైన దేశనాయకులూ, వైస్రాయీ కలకత్తాకు రావడం కాకతాళీయమే అయినప్పటికీ దాన్నుంచి లాభం పొందవలసిఉంది. ఇటీవల కలకత్తాలో జరిగిన తీక్ష్ణమైన సంఘర్షణలను బట్టి తెలివిగా సర్దిబాటు చేయవలసిన అవసరం హృద్గతమౌతున్నది. పెద్దగాతోస్తున్న బెంగాల్ రాష్ట్రపు జటిల ప్రశ్నలు భారతదేశపు అవసరాలకు మచ్చుగా ఉన్నవి. గుణపాఠం నేర్చవలసిఉంది. కనుక కలకత్తాలో పరిష్కారం దగ్గరపడే యెడల సద్భావం మన్నుతుందనుకో వచ్చును.

డిసెం. 10 న గాంధీ వైస్రాయిసమావేశమా?

కలకత్తా రాజకీయవేత్తల ఊహ

కలకత్తా, డిసెంబరు 2: గాంధిమహాత్ముడును వైస్రాయి వేలలున్ను డిసెంబరు 10 న కలకత్తాలో సమావేశమై మాట్లాడుకోవచ్చునని వేత్తలయినవారిల్ల తెలుస్తున్నట్లు యీ ఉదయం హిందూస్తాన్ స్టాండర్డు పత్రికలో వ్రాయబడింది.

బెంగాలుగవర్నరుకూ గాంధీజీకీ జరిగిన సంభాషణలు ముఖ్యమైనవని రాజకీయ బృందాల్లో భావిస్తున్నారు. 1942 ఆగస్టులో మిడ్నాపూరులో జరిగిన సంఘటనలు రాజకీయ ఖైదీల విడుదల మొదలైన బెంగాల్ విషయాలు వారు మాట్లాడుకున్నట్లు తెలుస్తున్నది. ఈ మంతనాల వలన భారత సమస్యకు సంబంధించిన ముఖ్య విషయ వివేచనకు ఆధార మేర్పడ వచ్చునన్నీ విశ్వసిస్తున్నారు. ఈ సందర్భంలో క్రిస్మసు పండగకు ముందు గాంధీ-వైస్రాయి సమావేశం జరగవచ్చుననే ఊహను రాజకీయ వేత్తలు ఉపేక్షించటంలేదు. అంతా సుష్టులుగా జరిగితే ఆ సమయ ఇండియా సెక్రటరీతో గాని అండర్ సెక్రటరీతో గాని మంతనం జరగవచ్చునని హిందూస్తాన్ స్టాండర్డు రిపోర్టువల్ల తెలుస్తున్నది.

ఆ హిం. ఫౌజు రెండోముఠాముద్దాయి

బరహానుద్దీన్ చిత్రాల్ మెహతరు సోదరుడు

జూరిస్ డిక్షన్ చేచి

లాల్‌ఖిల్లా న్యూఢిల్లి డిసెంబరు 3: బ్రిగేడియర్ కరియప్ప అధ్యక్షతను కోర్టు మార్షల్ వారి ఎదట ఈరోజున కెప్టెన్ బర్‌హానుద్దీన్ విచారణ ఆరంభమయింది.

ముద్దాయి చేసిన నేరాలు సింగపూరులోనూ రంగూనులోనూ మలయా దేశములో ఇంకా యితరచోట్లనూ రంగూన్‌లోనూ బింకలాలోనూ బర్మాదేశములో ఇంకా ఇతరచోట్లనూ 1942 మొదలు 1945 వరకున్నూ సార్వభౌమునిమీద యుద్ధము సాగించినాడు రంగూన్‌లో 1944 వ సంవత్సరములో ఫిబ్రవరి 5 వ తేదీ ప్రాంతాలలో జోధాసింగును చంపేట్లు చేసినాడు.

డిఫెన్సు ప్రధాన అయరు భూలాభాయి దేశాయి ఈ విచారణకు జూరిస్ డిక్షన్ అభ్యంతరము చెప్పినాడు. ముద్దాయి చిత్రాల్ సంస్థాన మెహతర్ సోదరుడు అనిన్నీ ముద్దాయి మీద ఆరోపించిన నేరాలన్నీ బ్రిటీషు ఇండియాలో జరిగినవికావు అనిన్నీ ఈ నేరాలకు ముద్దాయిని విచారించడానికి ఈ కోర్టువారికి హక్కులేదనిన్నీ భూలాభాయి దేశాయి వాదము

(చిత్రాల్ సంస్థానము పశ్చిమోత్తర రాష్ట్రమునకు సంబంధించినది. సంస్థానాధిపతిని మెహతర్ అని వ్యవహరిస్తారు.)

ముద్దాయి చిత్రాల్ మెహతర్ సోదరుడు అవునా కాదా అనే సందేహము ప్రాసిక్యూషన్‌వారికి వచ్చింది. ఆ విషయము తరువాత చూచుకోవచ్చుననీ ముందుగా జూరిస్ డిక్షన్ విషయము యోజించవలసిందని అధ్యక్షులు జడ్జి చెప్పినాడు.

భూలాభాయి దేశాయి వాదము.

గవర్నరు హత్య

టెహరాన్, డిసెంబరు 2: టాబ్రిజ్‌కు దక్షిణంగా 50 మైళ్లలోవున్న మరాఘా అనే పట్టణంలో గవర్నరును తిరుగుబాటుదార్లు తుపాకులతో కాల్చివేసినట్లు టెహరాన్ పత్రిక ప్రకటిస్తున్నది.

మౌలానా అజాద్ ఆగమనం

కలకత్తా డిసెంబరు 3 - కాంగ్రెసు మహాధ్యక్షులు మౌలానా ఆజాద్‌గారు నేటిఉదయము 11 గంటలకు విమానములో యిచ్చటికి విచ్చేసిరి.

ఎన్నికల అనంతరం బ్రిటిషువారి కర్తవ్యం

అది జరగనిపక్షంలో "ఇతరులే" చొరవజేసి చేస్తారు

నాయకత్రయసభ అమెరికాలో?

హర్షల్ స్టాలిన్ త్వరలో మాస్కో రానున్నాడు

సోవియట్‌రష్యాఅంతటా ఆయన పర్యటనంచేయవచ్చు

మాస్కో, డిసెంబరు 2: నల్లసముద్ర తీరంలోని సోచీ అనే పట్నంలో విశ్రాంతి తీసుకుంటున్న మార్షల్ స్టాలిన్ అనతి కాలంలోనే మాస్కోకు తిరిగి రాబోతున్నట్లు తెలుస్తున్నదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

యుద్ధసమయంలో విశ్రమించక పని చేసినందువల్ల కలిగిన బడలిక ఈ దీర్ఘ విశ్రాంతి వల్ల తీరిపోయింది. క్రెమ్లిన్ భవనానికి తిరిగివచ్చి తర్వాత మార్షల్ స్టాలిన్ తన జీవితంలో [illegible] ప్రారంభిస్తాడనికూడా విదితమవుతున్నది.

యుద్ధానంతర పరిస్థితులలో సోవియెటు రష్యాపై స్టాలిన్ ఏవిధంగా నాయకత్వం వహిస్తాడనే విషయాన్ని గురించి అనేక వార్తలు ప్రచారమవుతున్నవి. 1916 ప్రారంభంలో స్టాలిన్ నాయకత్రయ సమావేశానికి హాజరుకావచ్చునన్నది. ఈవార్తలలో ఒకటి. ఐతే ఈ వర్తమానం ఏమాత్రం గ్రుడ్డదనేలేదు. నాయకత్రయ సమావేశానికి తన తొలి ఏర్పాట్లు జరుగుతున్నవని పైలెం మరికొన్నివార్తలు తెలుపుతున్నవి. కాని, మాస్కోలోని బ్రిటిషు, అమెరికన్ రాయబార కార్యాలయాలు మాత్రం ఈ విషయమై ఏవిధమైనవ్యాఖ్యానాన్నీ చేయటం లేదు.

సోవియట్ విదేశ కార్యాలయం మామూలు మౌనభావాన్నే కనబరచుతున్నది. పోట్సడాం సమావేశంనుంచి తిరిగిపోయిన ప్రెసిడెంటు ట్రూమన్, నాయకత్రయ సమావేశం అమెరికాలో జరిగే పక్షంలో హాజరయేవిషయమై ఆలోచిస్తానని జనవరి పస్మాస్టాలిను అన్నట్లు ప్రకటించాడు. నాయకత్రయ సమావేశం ఈ సారి అమెరికాలో జరగవచ్చు నని కోదానికి జపానికి ట్రూమన్ ఆ నాడు చేసిన ప్రకటనే ఆధారమై వుంటుంది.

మోలటోవ్ ప్రధాని?

రష్యన్ వ్యవహారాలతో సన్నిహిత సంబంధం వున్న వర్గాలద్వారా ఇండియన్ యునైటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరి ఈ కింది విషయాన్ని తెలుసుకోగలిగారు:

మార్షల్ స్టాలిన్ మాస్కోకు తిరిగి రాగానే చేసే పనులలో మొదటిది విదేశాంగమంత్రి మోలటోవ్‌కు ప్రధానమంత్రి పదవి కట్టబెట్టటం. ప్రధానమంత్రి పదవిలో మోలటోవ్ [illegible] కమిసార్ కౌన్సిలుకు అధ్యక్షుడు కూడా అవుతాడు. 1911 నుంచి మోలటోవ్ ఈ పదవిలో పనిచేసినవాడు. జర్మనీ దండయాత్ర ప్రారంభించినదాకా, స్టాలిను స్వీకరించాడు.

విశ్రాంతినుంచి తిరిగి వచ్చిన తర్వాత స్టాలిను సోవియెటురష్యా అంతటా పర్యటన చేయవచ్చు. దానివలన ప్రజలు నాయకత్రయిని ఆ విధంగా చూడగలుగుతారు.

జవహర్లాల్ నెహ్రూ ముందుచూపు

న్యూఢిల్లీ డిసెంబరు 2: ఎన్నికలు కాగానే రాజ్యాంగ పరిషత్తు స్థాపనకై బ్రిటిషువారు గబగబా పనిచేయవలసి ఉంటుంగి వారలా చేయనిపక్షంలో "యితరులే" చొరవజేసిచేస్తారని పండిత నెహ్రూ యిక్కడి పత్రికలవారితో ముచ్చటిస్తూ చెప్పి అలహాబాదు వెళ్లిపోయాడు. ఎన్నికలయేవరకూ రాజకీయంగా యేమంతి పెద్దసంగతులు జరుగవనుకోవచ్చును. ఎన్నికలైన తరువాత ఎన్నికలలో పెల్లడైన విధంగా దేశంలోని ప్రజాభిమత ప్రతినిధులతో గూడిన ప్రభుత్వాన్ని కేంద్రంలో స్థాపించవలసి ఉంటుంది. ఆ దైన నేపథ్యం ప్రకారం ప్రభుత్వ స్థాపనచేసే రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేయవలసి ఉంటుందని నెహ్రూ చెప్పాడు. అయితే సంపూర్ణంగా స్వతంత్రమైన ప్రభుత్వం వెంటనే వస్తుందా అన్న విషయమాయన చెప్పలేదు. కాని త్వరలో పనికి పూనుకోవాలన్నది నెహ్రూ ఇంగితము. బ్రిటిషువారు అలాచేయక పోతే తగితరులు చొరవకేయవలసి ఉంటుంది.

దేశంలో ఆ. హిం. ఫౌజు విషయమై కలిగిన అభిప్రాయ ప్రకారమేమని ఆయన్ను పత్రికారులు ప్రశ్నించగా నెహ్రూ తన భావాలు సాకల్యంగా తెలిపాడు.

ఆ. హిం. ఫౌజు గాఢవల్లనూ యిప్పటి విచారణవల్లనూ సైన్యం ప్రజలకు సన్నిహితమైనది. యుద్ధకాలంలో విశాల పద్ధతిని పైనికులను చేర్చుకోవడం కూడా యిందుకు తోడ్పడింది. ఒకప్పుడు సైన్యం తమకు వ్యతిరేకపుడి, పరాయిదీకూడా నమకున్న ప్రజలకు యిప్పుడు

(2 వ పేజీ చూడుడు)

పోలీసుకాల్పులవలన ఒరిగిందేమీలేదు

నిష్పాక్షికమైన బహిరంగవిచారణ అవసరము

బ్రిటిషమెరికన్ చైనా సైనికుల సాదరలేఖ

కలకత్తా, డిసెంబరు 2: ఇటీవల కలకత్తాలో జరిగిన పోలీసు కాల్పులనుగురించి సంపూర్ణంగాను, నిష్పాక్షికంగాను బహిరంగమైన విచారణ జరగవలెననిన్నీ, జవాబుదారీ గలవారు తప్పిదంచేసినట్లు నేటి స్టేట్స్‌మన్ పత్రికలో బ్రిటిషమెరికన్ చైనా మిత్రరాజ్య సైనికులు కొందరు కలిసి ప్రచురించిన లేఖలో తమ అభిలాషను వ్యక్తంచేశారు. కాల్పుల అనంతరం జరిగిన హింసాకాండలో యిలాటి ప్రమేయమూ లేనట్టి విద్యార్థులను అరెస్టుచేసి నిర్బంధించి హింసించటం నీచమైన ప్రజాధర్మాన్ని భంగించడమేకాక, భారత ప్రజలతోడి సామరస్యాలకు నష్టపు అవుతుందంటూ యీ లేఖకులు యిలా తెలిపారు.

"ప్రజలు పోషభావాలను వలిబుచ్చుకునేటి యీ బహిరంగపు ఉరేగింపు ఆర్భాటాలను మంజూరుచేసే వ్యవస్థనూ శోధించాలి;- నవంబరు 21-23 తేదీల సంఘటనలు, యిలాటి కట్టుబాటు లేని పోలీసులు ముందు ముందు మళ్లీ సంభ

2 వ పేజీ చూడుడు

ఆపరేషన్
[illegible]
కేశవర్ధిని
[illegible] కేశవర్ధిని అరాలు 0-12-0 కేశవర్ధిని షాంపూ అరాలు 0-12-0 కేశవర్ధిని క్రీం రూ 1-0-0
[illegible]
సౌత్ యిండియా కెమికల్సు,
[illegible]

వరుసు కావలెను

కౌండిల్యన్ గోత్రము, 17 యేండ్ల ఆత్వేలనియోగి బ్రాహ్మణ కన్యకకు వరుసు కావలెను. వివరములకు పాత్రు 1529 ఆంధ్రపత్రిక, మద్రాసుకు వ్రాయుడు.

అట్టకు పేలం నోటీసు

తూర్పు గోదావరిజిల్లా తుని గ్రామంలోయున్న శ్రీరామక్రిష్ణా రైస్ మిల్లు (స్టీము యింజనుమిల్లు) అద్దెకు యిచ్చుటకు పబ్లికు వేలం వేయబడును గావ వదరు మిల్లు అద్దెకు పొందకోరువారు తా 11-12-45 నేటి పనలు 11 గంటలుకు వదరు మిల్లునద్దకు రంకోరాదు. కావలసిన వివరములకు వదరు మిల్లు మానేజరు అయిన సామర్లకోట కాపురస్తులు కటకం వంకట్రాజుగారినుండు వీర్రాజుగారిని అడిగి తెలుసుకోవలెను. వదరు తేదీని మిల్లుభాగస్థుల మెజారిటీని బట్టి ఆఖరు పాటదారునికి ఖాయపరచబడును.

(సం) కటకం వీర్రాజు,
29-11-45. సామర్లకోట.

టెండరులు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

మద్రాసు ఆరోగ్యాణం మధ్య యీ రైల్వేతాలూకు సౌత్ జెట్టు లైనుమీద కొన్ని వంతెనలను తిరిగి నిర్మించుటకు మద్రాసు, పార్కటౌన్, ఎం అండ్ ఎస్ ఎం రైల్వే-చీఫ్ యింజనీరుగారు సీలు వేసిన టెండర్లను కోరుచున్నారు.

టెండరు పంపవలసినవారికి యిన్‌స్ట్రక్షన్సుతో టెండరు ఫారములు వంతెనల జాబితా, స్పెసిఫికేషనులు, కంట్రాక్టు షరతులు, రేట్సుషెడ్యూలు వగైరాలు ఒక్కొక్కటి రు. 10/-ల వంతున మద్రాసు, చీఫ్ యింజనీర్ గారినుండి తీసికొనవచ్చును. ఈ సొమ్ము వాపసుచేయబడదు. ప్రతి టెండరుతో రు. 500/-లు డిపాజిటు చెల్లించవలెను. పనులనుగురించిన భోగట్టా మద్రాసు బ్రిడ్జీల, యెగ్జిక్యూటివు యింజనీరుగారినుండి తెలిసికొనవచ్చును.

టెండర్లనుమీద "సౌత్ జెట్టు లైనుమీద బ్రిడ్జీలరికన్‌స్ట్రక్షన్" అని వ్రాసి, 1946 జనవరి 3 వ తేదీ గురువారం పగలు 12 గంటలు మించకుండా చీఫ్ యింజనీరుగారికి చేరులాగున పంపవలెను.

బెంగాల్ నాగపూర్ రైల్వే.

క్రిస్టమస్ శెలవుల ప్రయాణము

కన్సెషన్ టికెట్లుయివ్వబడవు

జంక్షన్సర్వీసులు, స్థలము, యింకను పరిమితముగానే వున్నవి. కావున అవి శెలవుల ప్రయాణములకు హెచ్చింపబడజాలవు.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

జగత్ప్రసిద్ధిగాంచిన సెక్సు స్పెషలిస్టు

మీరు అలసినట్టుగాను, బలహీనముగాను వున్నట్లయితే నీటిలో పేరొందిన సెక్సు స్పెషలిస్టు డాక్టరు నారూగారితో స్వయముగా సంప్రదించుడు. వారు మిమ్ములను బాగా పరీక్షచేసి, మీరు నిరసించిన దానికి సరియైన చికిత్స సలహా యిచ్చెదరు. మీ బలహీనతకు కారణమును తెలిపి, మీకు తృప్తి కలుగునట్లుగా చికిత్స చేసెదరు. ప్రత్యేకముగా రక్తము, గర్భకోశ సంబంధమైన వ్యాధులకు, అకాల వృద్ధాప్యమునకు చికిత్సచేసి తిరిగి పునర్ యౌవనము నుచేకూర్చెదరు. డాక్టరు నారూ, నారు హాస్పిటల్ 24 బ్రాడ్వే, మదరాసు, మరియు నారూ హాస్పిటల్, 233 అవెన్యూ రోడ్డు, (సిటీ మార్కెట్ సైడ్) బెంగుళూరు సిటీ. సంప్రదించు వేళలు: ఉ॥ 8 మొదలు 12 గం॥లు సా॥ 4 మొదలు 8 గం॥ లవరకు. ఆదివారాలు, శెలవురోజులలో గూడ తెరచియుండబడును. జవాబులకు పోస్టేజి పంపుడు. మరా:—స్త్రీల జబ్బులన్నియు నూటికి నూరుపాళ్లు గ్యారంటీతో బాగుచేయబడును. అంతయు రహస్యముగా వుంచబడును.

కుష్ఠు బొల్లి

వగైరా మేహమచ్చలు, పెగ, నవాయి వ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు, వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

గంటల పంచాంగం

పార్థివ సం॥ కార్తిక బ॥ అమా॥ 1945 సం॥ డిశం 4 మంగళవారం.

మం॥ అమా రా 9-59 అ సా 5-42 వర్జ్యం రా 11-49 మొ 1-34 కు.

మార్గశిరమాసము

సు॥ ప్రథమ డిశంబరు 5 బుధవారం బు॥ ప్ర రా 11 38 జ్యే రా 7-52 వర్జ్యం తె 4-31 మొ 6-14 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ కార్తిక బ॥ అమా॥

మంగళవారము

జావాలో బ్రిటిష్ విధానం

డచ్ ఆధిపత్యమును తిరిగి నెలకొల్పుటకు బ్రిటను, ఇండోనీసియనులతో యుద్ధముచేయదలచలేదనీ జాతీయవాదుల కోర్కెల నీడేర్చుటకు తన సామ్రాజ్యమునందనుసరించిన విధానమునకు భిన్నమగు విధానమును బ్రిటను జావా యందనుసరింపదని, బటేవియాలోని మిత్రసైనిక కార్యాలయమునకు చెందిన ఒక బ్రిటిషు అధికారి ప్రకటించెను. ఈ ప్రకటన పరస్పర విరుద్ధమగు భావములతో నిండియున్నది. లక్ష్య వివరణతో బాటు లక్ష్యసిద్ధికి తా మనుసరింప దలచిన మార్గములను కూడ తెలిపియున్న గత మూడుమాసములుగ జరుగుచున్న జావా యుద్ధ పరిసమాప్తికి హెచ్చు అవకాశముండెడిది. జపాను సైనికులచే ఖైదుచేయబడిన డచ్ స్త్రీలను, పురుషులను, పిల్లలను మరఫిరంగుల కాహుతి చేయుట ఏ ధర్మసూత్రమునుబట్టియు సమర్థనీయముకాదు. ఆదినుండి యు బ్రిటిష్ వారనుసరించుచుండిన దమన నీతియే నేటి విషమస్థితికి కారణము. డచ్ ఆధిపత్యమును తిరిగి నెలకొల్పుట తమ ఉద్దేశ్యముకాదని బ్రిటిషుఅధికారు లెన్ని ప్రకటనలు చేసినప్పటికిని; బ్రిటిష్ సత్సంకల్పము, ఋజువర్తనముల యెడ ఆసియావాసు లెవ్వరికిని విశ్వాసము జనించదు.

జావా యుద్ధమును ముగించుటకు, డచ్ పౌరుల సురక్షితముగ వారి దేశము పంపివేయుటకు ప్రస్తుతపు బ్రిటిషు విధానము ఏ విధముగను సహాయకారి కాదు. పరిస్థితులు మరీ విషమించి, డచ్-ఇండోనీసియను సామరస్యమునకే గాక ప్రాక్‌పశ్చిమ జాతుల సామరస్యమునకు తీరని ముప్పువాటిల్లును.

ఇండోనీసియనుల కోరికలు విస్పష్టము. సంపూర్ణ స్వాతంత్ర్యమునె వారు కోరుచున్నారు. ఏ రూపులోనైన డచ్ యాధిపత్యము నెలకొనిన వారు సహింపరు. ఆ సాంతము పోరాడెదరు. ఇండోనీసియను జాతీయ నాయకులు అనేక పర్యాయములీ విషయమును విశదము చేసిరి. ఏడు మిలియనులు దక్షవారు రెబ్బది మిలియనుల ఇండోనీసియనుల పాలింపబూనుకొనుట హాస్యాస్పదము కాదాయని వీరు ప్రశ్నించిరి. బ్రిటిషువారు గాని, డచ్‌వారు గాని ఇందుకు సమాధాన మొసగలేక పోయిరి.

ఇటీవల డచ్ అభిమానులు కొందరు జావాలో డచ్ విధానము అభ్యుదయ ధోరణిని అనుసరించియుండెననియు, ఇతర సామ్రాజ్యవాదములకంటె డచ్ సామ్రాజ్య విధానము మెరుగనియు ప్రచారము సాగించిరి. వాస్తవిక పరిస్థితులు ఈ ప్రచారమునందలి యసత్యమును వెల్లడి చేసినవి.

ఒకవేళ ఈ ప్రచార విషయము యథార్థమేనని అంగీకరించినను సత్వరిపాలన స్వపరిపాలనకు ప్రత్యామ్నాయము కాజాలదు.

ఇండోనీసియనులకును, డచ్‌వారికిని జావా భవిష్యత్తు విషయమై సమాలోచనలు జరుగుటకు అనుకూలమగు పరిస్థితుల కిల్పించుట తమ ధర్మమని బ్రిటిష్ అధికారి తెలిపెను. ఇండోనీసియాకు సంపూర్ణ స్వపరిపాలన మిచ్చివేయ హాలెండు సిద్ధముగనున్న, డచ్ సేనల జావాలోదింపవలసిన యవసరమేమి? బ్రిటను హామీతో డచ్‌వారు ఇండోనీసియనులకు సంపూర్ణ స్వాతంత్ర్యమొసగుచు నొక విస్పష్ట ప్రకటనము చేయవచ్చును. జావాలోని డచ్ ఆస్తులగురించి, డచ్ ప్రజల రక్షణగురించి విచారించి, పరిహారము మొదలగు విషయముల నిర్ణయించుటకు బ్రిటను, అమెరికా, చైనా, రష్యా ప్రతినిధుల కమీషన్‌ను ఏర్పాటు చేయవచ్చును. ఇట్టి పరిష్కార పద్ధతికి ఇండోనీసియనులు తమ సంసిద్ధతను వెల్లడించిరి. రక్తపాతమును ఆపుటకు, ప్రాక్‌పశ్చిమ ప్రజల సామరస్య పెంపుదలకు బ్రిటను వెన్వెంటనె ప్రస్తుత విధానమును విరమించి ధర్మమార్గమును అనుసరించుట ఉచితము. లేకున్న అమెరికను పత్రికలు 'పి. యం.' "న్యూరిపబ్లిక్"లు హెచ్చరించినట్లు అనతి కాలముననే యావత్తు ఆసియా తీవ్ర సంగ్రామ రంగముగ మారవచ్చు.

బ్రిటిష్‌వారి కర్తవ్యం

1 వ పేజీ తరువాయి

సైన్యం దేశాంతర్గతమేనని తెలుస్తున్నదని నెహ్రూ చెప్పాడు.

ఆహింసా ఫౌజు అధికారులను దండించని పక్షంలో చదరు ఫౌజులో చేరనట్టి ఇండియన్ ఆర్మీ సిపాయీల నిబ్బరం చలిస్తుందా అని ప్రశ్నించగా అలాకాదు పరేకదా ఆ హింసా ఫౌజువారిని దండించకూడదనే యావచారికి బాగా ఉందన్నాడు. సైన్యపు పటాలాలనుంచి ఆ హింసా ఫౌజు డిఫెన్సుకు రూపాయ మొదలు ఇరవయ్యివరకూ, అప్పుడప్పుడు యూనైటెడు కూడా విరాళాలు వచ్చినవని నెహ్రూ అన్నాడు.

మరొక సూటిప్రశ్న వేయగా ఆహింసా ఫౌజువారిని దండించాలనేవారు "బహుశా కొద్దిమంది" భారతీయుల సైన్యంలో ఉంటే ఉండవచ్చునని నెహ్రూ ఒప్పుకున్నాడు.

ఆహింసాఫౌజు గాసవలన యుపకల్లో అహింసా విషయమై ప్రశ్నతోచిందని నెహ్రూ అభిప్రాయపడ్డాడు. బలప్రయోగంవలన స్వాతంత్ర్యం సంపాదించగలమా అనే ఆలోచన పలువురికున్నది. ఇది కాంగ్రెసు నాయకులు ఆలోచించి చర్చించే విషయము. ఇది గాంధి మహాత్ముని అహింసా సిద్ధాంతానికి కేవలం వ్యతిరేకమని కాంగ్రెసు నాయకులకు తెలుసునని నెహ్రూ తెలిపాడు.

ఇండోనీషియన్లపైన ప్రయోగించే సాధన సామగ్రిని ఓడల్లోకి ఎత్తకుండా ఉంచటం తప్ప భారతీయులు ఇండోనీషియన్లకు మరేవిధంగానూ ఉపకారం చేయలేక పోయారని నెహ్రూ వాపోయాడు. ఇండోనీషియన్ నాయకులకు తాను చాలా తంతులు పంపాననీ, తనకేమీ జవాబులు రానందున ఆ తంతులు చేరినవో లేదో తెలియదనీ నెహ్రూ అన్నాడు.

నెహ్రూ ఇక్కడకు భారతసేనాని క్లాడ్ ఆకిన్‌లెక్‌ను కలుసుకునేనిమిత్తం వచ్చాడు. ఉభయులు ఏమి మాట్లాడింది ఆ విషయాలేమీ చెప్పలేదుగాని సేనానికిష్టమైన విషయము సైన్యాన్ని భారతీయులు చేసేదాన్ని గురించి మాట్లాడామని నెహ్రూ అన్నాడు. అయితే ఆ విషయమైతన ధ్యాన భిన్నమైనదని చెప్పాడు.

(ఏ. ఏ. పి.)

చైనా పరిస్థితి

1 వ పేజీ తరువాయి

కేంద్రప్రభుత్వసేనల పురోగమనం

చుంకింగ్, డిసెంబర్ 2: కేంద్రప్రభుత్వసేనలు పీపింగ్ ముక్డెన్ రైల్వేమీదుగా పురోగమించి, ముక్డెన్‌కు పడమటగా 65 మైళ్ల దూరంలోఉన్న టాఉషాన్‌ను చేరుకున్నవని, చైనానుంచి వేడుకవచ్చిన వార్తలవల్ల తెలుస్తోంది. చైనాప్రభుత్వ సేనలను ప్రతిఘటించడానికిగాను టాఉషాన్‌లో కమ్యూనిస్టులు ఇదివరకే స్థావరా లేర్పరచుకొని ఉన్నారనికూడా తెలియవచ్చింది.

మంచూరియాసేనల శరణాగతి విషయమై రాయబారాలు జరపడానికిగాను జనరల్ చాంగ్‌కు యీ జాతీయసైనిక కార్యాలయానికి దూతలను పంపాడని వార్తనవచ్చినది. జాతీయవాదుల పోలీసు కాపలాలోఉన్న మార్షల్ చాంగ్ సువాలియంగ్‌ను విడుదలచేయకుండా శరణాగతి షరతులలో ఒకటిఅని ఇక్కడ విశ్వసిస్తున్నారు.

జనరల్ మార్షల్ నియామకం

పీపింగ్, డిసెంబర్ 2: ఎమెరికా తరఫున జనరల్ మార్షల్ చైనాకు ప్రత్యేక దూతగా నియమింపబడటం చైనాలోని వివిధ పార్టీలకు సమ్మతంగానే ఉన్నది.

'అంతర్యుద్ధం మా అభిమతం కాదు'

చైనా కమ్యూనిస్టు నాయకుల ఉద్ఘాటన

యెనాన్, డిసెంబర్ 2: అంతర్యుద్ధం తమ అభిమతంకాదని చైనాకమ్యూనిస్టు సేనల సర్వాధిపతి షుటే ప్రకటించాడు. అవసరమైతే చంగ్‌కైషేక్ సేనలతో 10,000 వత్సరాలు పోరాడడానికి తాము సంసిద్ధంగా ఉన్నట్లుకూడా అతడు ప్రకటించాడు.

ఇంతవరకూ ఉభయపక్షాలకూ చెందిన వారు మొత్తం 80 వేలమంది చనిపోవడిమో, గాయపడడమో జరిగిందని అతడన్నాడు. జాతీయసేనలు మంచూరియాలో సాగకుండా తాము ఎన్నడూ అడ్డుగా పెట్టలేదనికూడా అతడన్నాడు.

చెన్నపురి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం

ఎనిమిదివేల మెజారిటీతో కేంద్రశాసనసభకు అమ్ము స్వామినాథన్ ఎన్నిక

భూస్వాముల నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి జినచంద్రన్

మదరాసు, డిసెంబరు 3: చెన్నపురి జనరల్ నియోజకవర్గం నుంచి కేంద్రశాసనసభకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి అమ్ము స్వామినాథన్ గారు ఎన్నుకోబడిరి. వీరికి 10883 వోట్లు వచ్చినవి. ప్రత్యర్థి పి. బాలసుబ్రహ్మణ్యం మొదలియార్ (జస్టిస్) గారికి 2154 వోట్లువచ్చినవి. 334 వోట్లు రద్దయినవి.

వోట్ల లెక్కింపు నేడు కార్పొరేషన్ భవనంలో కమీషనర్ పి.నాయ్‌గారి ఎదుట జరిగింది.

పనికొరని ఓట్లలో 100 పట్టికాగితాలు కొన్ని 'అవునూ, కాదూ' అని కొన్ని వ్రాయబడి ఉన్నవి. కాంగ్రెసు మరి విషయాల్లోనూ జోక్యం చేసుకుంటోంది. కాబట్టి నేను ఓటు యివ్వడం లేదు. అని ఒక ఓటరు ఒక కాగితం మీద వ్రాసి వదిలేశాడు.

శ్రీమతి అమ్ముస్వామినాథన్ గారు గెలిచినట్లు ప్రకటించటంతో పుష్పవర్షాలు వేసి 'జైహింద్' నినాదంతో ఆమెను అభినందించారు.

ఓట్ల లెక్క 9-10 గంటలకు మొదలు పెట్టినప్పటినుంచీ ఆంధ్రమహాసభా భవన ఆవరణలో వేనకువేలు జనము కాంగ్రెసు జెండాలతో జయజయ ధ్వానాలతో కాచుకొనిఉన్నారు. ఏడివిజను కాడివిజను ఓట్లు లెక్కల కార్పొరేషను భవంతిపై అంతస్థునుంచి క్రిందకు వెయ్యటంతోనే బయట ఒక "బ్లాక్ బోర్డు"పై ఫలానివారికిన్ని, ఫలానివారికిన్నీ అని ఓట్లసంఖ్య సుద్దముక్కతో వ్రాస్తూ వచ్చారు. 12½ గంటలకు శ్రీమతి అమ్ముస్వామినాథన్ విజయవార్త పూర్తిగా విన్నాక, శ్రీమతి ఆచంట రుక్మిణమ్మ, శ్రీ భక్తవత్సలం గార్లతో ఆమె క్రిందికిరాగానే జనం ఉత్సాహానికి మేరలేక ఆమెను జైహింద్ అమ్ముస్వామి నాథన్‌కు జై, అనే నినాదాలతో అభినందించి పూలమాలలతో ముంచెత్తేశారు. శ్రీ బాల సుబ్రహ్మణ్యం గారు ఓట్లలెక్కవేళ కొద్దినేపుండి వెళ్లిపోయారు.

బహిరంగ సభాభినందన

ఆంధ్ర మహాసభ భవన ఆవరణలోని కారులో శ్రీమతి అమ్ముస్వామినాథన్‌ను ఊరేగింపుతో పీపుల్సు పార్కుకు కొనిపోయారు. తమిళ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజనాడార్ గారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీమతి అమ్ముస్వామి నాథన్‌ను అభినందిస్తూ పలువురు మాటలాడారు.

శ్రీ డి. కే. కన్నప్ప, టి. చెంగల్వరాయన్, బి. యన్. శర్మగారలు శ్రీమతి అమ్ముస్వామినాథన్ విజయం 'క్విట్ ఇండియా' నినాద విజయమని మద్రాసు ప్రజలు ఈ విజయంద్వారా ఖరీరాయించారని చెప్పారు.

అధ్యక్షులు బ్రిటిషువారు ఇండియా వదలిపోవాలనే ఈ ఎన్నిక ఫలితంద్వారా ప్రజలు ప్రకటించారనీ, వెళ్లిపోవటానికి సిద్ధంకావాలని బ్రిటిషువారికి తెలుపుననీ, ఈ ఉత్సాహాన్నంత కార్యరూపేణ, వచ్చే ఎన్నికల్లో చూపించాలనీ విన్నవించారు.

శ్రీమతి అమ్ముస్వామినాథన్ గారు ఈ విజయం కాంగ్రెసు విజయమనీ, పరరాజ్య పాలన అంతంకావాలనే వారి విజయమనీ తమకు ఓటునిచ్చినవారినందరినీ అభినందిస్తున్నామనీ, రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెసునే నెగ్గించాలనీ చెప్పారు.

'జైహింద్'ని నదాలతో సభముగిసింది

ప్రకాశంగారి అభినందన

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారు ఇల్లా ప్రకటిస్తున్నారు:—ఈ విజయం వస్తుందని ఎన్నడో నిర్ధారణ జరిగింది. అయితే డిపాజిట్టు పోతుందా, పోదా అనేదేశంకగా ఉండేది.

అయితే చావుతప్పి కన్నులొట్టపోయినట్లు పోలసుబ్రహ్మణ్యం డిపాజిట్టు దక్కించుకోగలిగాడు. ఈ సందర్భంలో కాంగ్రెస్ అభ్యర్థి అమ్ము విజయానికి తోడ్పడిన మద్రాసు ఓటర్లకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

శ్రీ కామరాజ్ గారి ప్రకటన

తమిళరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ కామరాజ్ నాడార్ గారిల్లా ప్రకటిస్తున్నారు:

మద్రాసునగర ఓటర్లను భూస్వాముల నియోజకవర్గపు ఓటర్లను కాంగ్రెసుకు అఖండవిజయాన్ని చేకూర్చినందుకు అభినందిస్తున్నాను. ఈ విజయానికి పాటుపడ్డ వర్కర్లకూ, కాంగ్రెసు సంఘాలకు నా జోహారులు. వచ్చేఎన్నికలలోనూ ఇంత కన్న అధికమైన ఉత్సాహాన్ని వీరంతా ప్రదర్శిస్తారని ఆశిస్తున్నాను.

భూస్వాముల నియోజకవర్గంనుంచి కేంద్రశాసనసభకు జరిగిన ఎన్నికలో వోట్లు లెక్కింపు సెక్రెటేరియట్ భవనమున జరిగినది. కాంగ్రెసు అభ్యర్థి తరఫున ఏజెంటుగా శ్రీబెజవాడ గోపాలరెడ్డిగారున్నూ, కొల్లెంగోడు రాజాతరఫున ఒక స్థానిక న్యాయవాది హాజరైనారు.

రిటర్నింగు ఆఫీసరు మదరాసు ప్రభుత్వప్రధాన కార్యదర్శిగారి ఎదుట ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. 12-20 కి పూర్తి అయింది.

కాంగ్రెసు అభ్యర్థి జినచంద్రన్ గారికి 510 వోట్లువచ్చినవి. కొల్లెంగోడురాజా మాధవవర్మగారికి 162 మాత్రమే వచ్చినవి. 42 వోట్లు రద్దుఅయినవి. తమ అభ్యర్థిత్వము ఉపసంహరించుకున్నా పిఠాపురం మహారాజావారికి 5 వోట్లు వచ్చినవి. 218 వోట్ల మెజారిటీతో కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందినట్లు ప్రకటింపబడెను.

విశాఖ నియోజకవర్గం

విశాఖపట్నం, డిసెంబరు 3: ధారశాసనసభకు గంజాం విశాఖపట్నంజిల్లాల నియోజకవర్గంనుంచి జరుగుచున్న ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ న్యాయపతి నారాయణమూర్తిగారికి అఖండ విజయం లభించే సూచనలేకాక, పోటీ చేస్తున్న ఇతర అభ్యర్థులు ఇద్దరూ డిపాజిట్లు కోల్పోయే సూచనలుకూడా కనిపిస్తున్నట్లు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారికి వివిధ ప్రదేశాలనుండి వస్తున్న తంతివార్తలను బట్టి తెలుస్తోంది.

విశాఖపట్నంలో నూటికి 93 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థికే వేయబడినాయి. పరిసర ప్రదేశాలలో నూటికి నూరూ కాంగ్రెస్ అభ్యర్థికే వేయబడినట్లు తెలుస్తోంది.

గంజాంజిల్లాలో నూటికి 93 నుండి ఓట్లు పోలైనట్లు వార్తలు వచ్చాయన్నది లెక్కింపు యిక్కడి కలెక్టర్ ఆఫీసులో 10 గంటకు ఉదయం 10 గం ప్రారంభమౌతుంది.

సుమత్రా దీవి చేరాలని ఇండోనీసియన్ యువకులయత్నం

పశ్చిమజావా తీరంలో డచ్చినౌకల పహరా

లండన్, డిసెంబరు 2: పశ్చిమ జావాలో అధ్వర్యం వహిస్తున్న అతివాద యువజనసంఘ నాయకులు సుండా జలసంధిని జాటి సుమత్రాదీవిలో దిగి అక్కడ తమసంస్థను అస్కారం సాధించి బలపరచుకోడానికి ప్రయత్నిస్తున్నారని హిల్వర్సం రేడియో ప్రకటిస్తున్నది.

ఇండోనీసియన్ నౌక ఏదీ జావానుంచి కదిలిపోకుండా డచ్చి నౌకలు జావా తీరంలో కాపలాకాస్తున్నవి. జావాలో ప్రారంభమైన యుద్ధం సుమత్రా దీవికికూడా పాకిపోనచ్చునని డచ్చివారు భయపడుతున్నట్లు కూడా హిల్వర్సం రేడియో (హాలెండులోనిది) ప్రకటనవల్ల వ్యక్తమవుతున్నది. జావా సుమత్రాల మధ్యవున్న సుండా జలసంధి వెడల్పు 30 మైళ్లు కూడా వుండదు.

ఇండోనీసియన్ అతివాదులు ప్రారంభించిన యుద్ధజ్వాలలు సుమత్రాకు సోకకుండా ఆరునూరైనా, నూరుఅరైనా ప్రయత్నించవలసిందే నని 'హిల్వర్సం రేడియో' హెచ్చరిక చేస్తున్నది.

ఇప్పటివరకు ప్రశాంతంగా వున్న సుమత్రాదీవిలో కూడా అశాంతి బయలుదేరిందని నాటి మిత్రరాజ్య అధికార ప్రకటన తెలియజేస్తున్నది. మధ్య సుమత్రాలోను, ఆ ప్రాంతంలోను వున్న ఆంబోనీస్ సేనలను జపానువారు "ఫోర్టుడీకాక్" కు తరలి రాకుండా ఇండోనీసియన్ సివిల్ పోలీసులు అడ్డుపడుతున్నట్లు తెలుస్తున్నది. దక్షిణ సుమత్రాలోని పాలెంబాంగ్ ప్రాంతంలో ఒక బ్రిటిషు మెడికలు ఉద్యోగి ఇండోనీసియనులు ఆయుధాలతో, కత్తులతో గాయపరిచారని కూడా మరొక వార్త తెలుపుతున్నది.

జావాలోని బాండోయెంగ్ వద్ద పరిస్థితి గంటగంటకూ ప్రమాదకరంగా పరిణమిస్తున్నది.

బాండోయెంగ్‌నుజావాద్వీపపుసిమ్లాఅని చెప్పవచ్చు. అక్కడవున్న 50,000 మంది శరణార్థుల రక్షణకోసం గూర్ఖాలకు సహాయంగా పనిచేయడానికి జపానువారి టాంకు ఫిరంగి దళాలను మిత్రఅధికారులు తెప్పించుకున్నారు. ఈదళాలు పని చేస్తున్నవి.

కొన్నిభవనాలను రక్షణ స్థానాలుగా మార్చుకొని ఇండోనీసియనులు అంబారాబిరంనుంచి వెళ్లిపోతున్నవారిపై ముట్టడులు సాగిస్తున్నందున, ఆ భవనాలపై బ్రిటిషువిమానాలు సూటిదాడులుజరిపినవి.

ఆంబారావా - నీమా రాంగ్‌ల మధ్యవున్న రహదారిలో ఇండోనీసియనులు లేనట్లే యెంచవచ్చు.

మిత్రటాంకు, సైనికదళాలు సురబాయానుంచి విసనకర్ర మాదిరిగా నల్మభాలను విస్తరిస్తున్నది. ఒక గ్రామంనుంచి పారిపోతున్న జర్మనీదేశీయుణ్ణి అరెస్టు చేశారు.

'బ్లాక్ బఫెలు' చిత్రవధలో హతులైన 22 మంది బ్రిటిషు సైనికుల శవాలకూ సమిష్టిగా క్రియలు జరిపారు. ఒక హిందూ పురోహితుడు, ఈ అంత్యక్రియలు జరిపాడు.

బాండోయెంగ్‌వద్ద జపానువారు ఫిరంగి రక్షణస్థానాలు నిర్మిస్తున్నట్లు బ్రిటిషువారు కనిపెట్టారు.

ఉత్తర బాండోయెంగ్‌లో జరిగిన సంఘర్షణలో కనీసం 10 మంది ఇండోనీసియనులు హతులైవుంటారు. ఇండోనీసియనులు మరఫిరంగులు, చేబాంబులు హెచ్చార్లు ప్రయోగించారు. ఈ సంఘర్షణలో ఇద్దరు భారతీయులుగాయపడ్డారు. దక్షిణ సురబాయాలో 16 మంది ఇండోనీసియనులు హతులైనారు.

డకోటావిమానం కూలిపడ్డపుడు "బ్లాక్ బఫెలు" సంస్థీయులు బ్రిటిషువారినిభారతీయులను చిత్రవధ జేశారు. ఈ ఇండోనీసియనుల సంఘం జపానులోని 'బ్లాక్ డ్రాగన్' సంఘంమాదిరిగా తయారైంది.

ఇంత దారుణమైన హత్య జరిగినందుకు ఇండోనీసియా ప్రధాని షరిర్ తీవ్రసంతాపాన్ని ప్రకటిస్తున్నాడు.

ఈ ఘోరహత్యను బ్రిటిషువారు ఆగ్రహంచెంది ప్రతిచర్యలు సాగించవచ్చునని కూడా ఇతడు భయపడుతున్నాడు.

జావాలోని భారతీయసేనను తక్షణమే ఉపసంహరించాలనీ, ఆఫీసర్ పాండే ఆఫీసరులను విడుదల చేయాలనీ ఈవారంలో స్వరాజ్ భవన సభ్యులు అడ్మిరల్ హెచ్ డన్‌తో చర్చించబోయారు.

కలకత్తా కాల్పుల విచారణ

1 వ పేజీ తరువాయి

నించకుండా నివారించవలెనంటే మైక్ పెట్టినట్లుగా చేయటం అవసరము.

"నవంబరు 21 న విద్యార్థులు ఊరేగింపును తెరగొట్టటం అవసరమే అనుకున్నా కాల్పులకు దిగకుండా మరేమన్నా చేయవలసింది. కలకత్తా పోలీసువారు పేల్చివుండన బరిగిందేమీలేదు. ఎలాగో చివరకు విద్యార్థులపట్టు నెగ్గి, అనుకున్నచోటికి ఉర్వసం చేశారు. జాతి ద్వేషం యెంతో రెచ్చిపోయింది-కాల్పుల అనంతరం ప్రజలు చేసిన జాగ్రత్తదర్యలకు లోనై ప్రాణం విడిచినవారిలో ఒక అమెరికన్ సిపాయి భారతదేశాన్నిగూర్చి గద్యపద్యాలు వ్రాసినవాడున్నాడు. కనీసం యీ ఒక్కని మరణంవల్లను భారతీయులకు సదా మిత్రుడైనవాడు దక్కకుండా పోకూడదు. ప్రజలకు శివమెత్తిన పుడు తెలివి పటాపంచలై లేకుండా పోతుంది.

"భారతీయుల క్రోధంవలన కలిగిన జరహాని చాలావరకూ మామూలు సిపాయీలవంతైనవి. ప్రజలపగ సైనికులమీదికి తిరిగినట్లున్నది. ఇంతగా హింసించి కసితీర్చుకోవలెనని ప్రజలను రెచ్చగొట్టేలాగున ప్రశాంతమైన ఈ రేగ్రిం పును మొత్తటమనేది ప్రజాక్రోధానికి పాత్రులైన సిపాయీలలోనే అనేసరికు గిట్టకుండా ఉన్నది.

"ఈనాటి మిత్రరాజ్య సేనలు ఫాసిజముతో యుద్ధం చేయడానికై సజ్జీకరింపబడినట్టి సేనలని భారతప్రజలకు జ్ఞాపకం చేస్తున్నాము. కనక ఫాసిస్టు పద్ధతులను తుమించడం మాకు సుకరమనిపించదు. భారతదేశస్థులకున్ను మిత్రసేనలపస్న సాంగత్యం లేకపోవటమున్నూ అంతువల్ల యీవిషయంలో పరస్పరమైన గ్రహింపు లేకపోవడమున్నూ చూడగా మనస్తాపం కలుగుతున్నది.

మిత్రసేనలిప్పుడు ఒకపక్కన ప్రజాధర్మ విరుద్ధమైనట్టి పక్షంతోకలిసి ఉండటమూనున్నది. మరోపక్కన ప్రజల విముక్తి కావలెనే తాత్పర్యంతోకాక గూండాల చేత పురిగొల్పబడినట్టి వారిబారిన పడటమూ అవుతున్నది. ఇది యిప్పటి కలకత్తా సందర్భము. ఇందువలన భారతవిషయానికి హానికలిగి నిరసించడమేకాక యథాప్రకారపు వ్యవస్థను నిలుపగోరే వారికి వత్తాసుగా గూడా పరిణమిస్తుంది.

"మిత్రసేనలలోని వారుకూడా సిపాయి వేషం ధరించినట్టి సామాన్యపు పాటక జనమే. సాధారణంగా వీరితో సంపర్కం కలగని భారతీయులలో మాయా భావాలు ప్రచారం చేయవలసినదిగా జవాబు దారిగల భారతీయులను మేము కోరుచున్నాము" అని యీ లేఖదారులు ముగించారు.

సర్వబంధమోక్షం కావాలి

ప్రపంచమంతా అంధకార బంధురం

కలకత్తా, డిసెంబరు 3: భారతదేశ రాజకీయబంధన మోక్షము సహితంగా సమస్త బంధనాలనుంచీ మోక్షం కావలెనని గాంధీజీ ప్రార్థన ప్రసంగములలో వక్కాణించారు.

"ఈనాడు మనం అంధకార బంధురంగా ఉన్నాము. భారతదేశమే కాదు ప్రపంచమంతా అంధకారంలో పడిఉంది. భారతదేశానికి శాంతికావాలి. అలాగే ప్రపంచమంతాకూ కావాలి. అంధకారంలో తట్టుముట్టాడే జాలిపాలులమే మనమందరమూను. మనంచేసిన ప్రార్థన యీమాట పరమ ప్రధానమైనది. దక్షిణాఫ్రికాలో నాకు నేనే విధిగా ప్రార్థన చేసుకునే వాణ్ణి. స్వదేశంతిరిగి వచ్చిన తర్వాత సమూహ ప్రార్థనలు చెయ్యవలసిన అవసరం కన్పించింది. అప్పటినుంచీ సమూహ ప్రార్థనలు జరుపుతున్నాము. అయితే వ్యక్తి స్వతంత్రం ప్రార్థనచేయవలసిన అవసరం యెలాగూ ఉంటుంది గాంధీజీ నిన్న అస్పృశ్యత మానవులోకానికి కళంకం కనుక అది వదుల్చుకోవాలని హెచ్చరించారు.



ఫోటో కెమెరా
రు. 5-12 మాత్రమే

ఏ యిబ్బంది లేకుండ చక్కని ఫోటోలను తీసుకొనే టట్లు యీ కెమెరా ఖచితమైన డిజైనులో తయారు చేయబడినది. దీన్ని వాడటం చాల సులభం. కొద్ది ఖరీదులో యిది నిజముగా ఆకర్షణీయమైన కెమెరా. మీకు నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును. బాక్సు కెమెరా, ఫిలిం, కార్డులు, కెమికల్సు, వాడే విధం అన్నితోటి రు. 5-12 ప్రత్యేకరకము రు. 7-4

పోస్టింగు రు. 15/- ప్యాకింగు పోస్టేజి రు. 1/- జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Imperial Chamber of Science,
A. P. P. B. 61, LAHORE. A (2-29)

గర్భనాల్
(రిజిస్టర్డు)

గర్భాశయసంబంధమైన వ్యాధులకు శ్రేష్ఠమైన చికిత్స

మధ్యరాష్ట్రములనుండి ఒక స్త్రీ వ్రాసినది:—

"మీ మందు నాకు చాలా మంచి గుణ మిచ్చినది. నెన్నుపోటు, పొత్తికడుపు నొప్పితో యెంతో బాధపడి, యింతవరకు యింగ్లీషు మందులు వాడుతున్నాను. కాని ప్రయోజనము కలగలేదు. నా స్నేహితురాలొకరు యీ మందును సిఫార్సుచేసినది. దీనిని సేవించిన తరువాత యిపుడు స్వస్థత చెందినాను. నేను యీ మందు కొంతమంది నా స్నేహితురాండ్రకు యిక్కడ సిఫారసు చేస్తున్నాను.

పేరొందిన కెమిస్టు లందరివద్ద దొరకును.

తయారు చేసినది:— THE VIJAYA PHARMACY.
TRICHUR. (Cochin State)

బలములో ఉక్కు
విలువలో బంగారము.

అమలులో వున్న మొత్తము వ్యాపారము	రు 8,09,69,485
ఖర్చుల దామాషా	22.9%
లాభముల దామాషా	ఇండియాలో కనిష్ఠము
మొత్తము ఆస్థులు	రు 2,35,33,727

కావలెను

మద్రాసు ప్రెసిడెన్సీలోని జిల్లాల కన్నిటికీ, దక్షిణ సంస్థానములకు ఆకర్షణీయమైన షరతులపై ప్రతినిధులు, ఆర్గనైజర్లు కావలెను.

వివరములకు వెంటనే వ్రాయుడు:—

వి. హెచ్. ఖదిల్‌కార్, బి. ఏ., బి. కాం.
మానేజరు, మద్రాసు బ్రాంచి,
16, మూర్‌వీధి, జి. టి., మద్రాసు.

వెస్టరన్ ఇండియా
లైఫ్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్.

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు ఒక్క సంవత్సరములోగా ఘటిస్తే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమున కంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఎదోక ఫువ్వయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దన వృద్ధి ఎప్పుడు దొరకతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి భూమి లేక ఆస్తి కలని సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అక్షరాలపేరు గానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలు మీకార్థం ఘటియించేదీ అనాయాసం వక సంవత్సరంలోపల ఘటిస్తేవాటినీ నిజంగా అవధూతలుగా వర్ణ ఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పోస్టలుబిళ్ళ ఏ. పి. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలనే తెలుస్తుంది మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైందీ. ఇది తప్పని బుజువుచేస్తే ఇచ్చినకిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullundar City.

గిల్‌బర్ట్సు
అతిమూత్ర
నివారిణి

ప్రపంచ ప్రసిద్ధిజెందిన "Gilbert's Diabetes Cure" (గిల్బర్ట్సు డయాబెటిస్ క్యూర్) యిపుడు యిండియాలో దొరకును. అతిమూత్రవ్యాధికి యిది సిద్ధౌషధమని గొప్ప వైద్యశాస్త్రవేత్తలు అంగీకరించియున్నారు. మూత్రములో చిక్కెరను, చెడు నీయక జబ్బు యెంత కఠినమైనదైన యెంత పురాణమైనదైనా, వెంటనే గుణపరచును. ఇపుడే అమూల్యమైన యీ ఔషధమును ప్రారంభించి, దానివల్ల యేవిధముగా ఆరోగ్యము, జీవితము పెంపొందునో గమనించుడు. ఖరీదు సీసా రు 10/-లు. పనిచేయలేక పరిహారము. పోస్టేజి వేరు. ఇండియా అంతటను అమ్మబడును.

ఏజెంట్లు: **అప్పా అండ్ కో.,** 286, చైనాబజారు రోడ్, మదరాసు.

డిటెన్యూలుగా నుండి నవారికి వోటు లేకుండ చేయరాదు
శ్రీ ప్రకాశంగారి హెచ్చరిక

మద్రాస్, డిసెంబరు 2: 'ఒక ఇంటిలో 120 రోజులు నివసింపలేదను కారణమున డిటెన్యూలుగా నుండిన వారికేర్పర్చిన వోటర్ల పట్టికలనుండి మినహాయించుటయెంత మాత్రము సమర్థనీయము కాదు. రాష్ట్రీయ ప్రభుత్వమువారు జారీచేసిరని చెప్పబడుచున్న రహస్య ప్రకటన పత్రము నాధారముచేసికొని యిట్టి మినహాయింపు గావింపబడిన యెడల నది మరింత హేయమగుచున్నది అని చెప్పుచు ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెస్ సంఘ్యాధ్యక్షులు శ్రీ ప్రకాశంగారు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు: "చెరసాలగృహము కాకపోవుటచే డిటెయను గావింపబడిన వ్యక్తి విడుదలయైన తరువాత దానిలోనికి తిరిగివెళ్లనుద్దేశింపడని కొందరు గావించు వ్యాఖ్యానము సరియైనది కాదు. యెందువల్లననగా తిరిగి ఆతడు చెరసాలలోనికి వెళ్లనుద్దేశించుచున్నాడా అను విషయమునుబట్టి దీనిని నిర్ధారణ చేయరాదు. తన స్వస్థలమునకు, అది యెచ్చట నున్ననూసరే, తిరిగి వెళ్లనుద్దేశించుచున్నాడా యను విషయమునుబట్టి నిర్ధారణ చేయవలెను. ఇండియా ప్రభుత్వ చట్టములో, ఈ విషయమునకు సంబంధించిన నిబంధన 'ఆనివాస్ రిసర్టెండీ' సిద్ధాంతముపై ఆధారపడియున్నది. ఒకానొక వ్యక్తి తన యిష్టమునకు వ్యతిరేకముగా నిర్బంధింపబడి యున్నంతకాలము తన్నొక చెరసాలలో నిర్బంధించి నప్పటికి, ఆగాఖాను భవనములో నిర్బంధించినప్పటికి, అహమ్మద్‌నగర్ కోటలో నిర్బంధించినప్పటికి తన స్వస్థలమునకే వెళ్లనుద్దేశించుచుండును. ఇంగ్లండులోను, భారతదేశములోను ఈ విషయమునకు సంబంధించిన 'కేస్‌లా' బోలెడంతకలదు. ఇట్టి పరిస్థితులలో మద్రాసు ప్రభుత్వమువారు తమపొరబాటును దిద్దుకొన్న బాగుండెడిది,

భారతదేశములో ఈ సమస్య మధ్య రాష్ట్రములలో సేఠ్ గోవిందదాస్‌గారి కేసు సందర్భమున నుత్పన్నమయ్యెను. ఆంగ్లన్యాయశాస్త్ర సిద్ధాంతమును పరిగణింపజేసి ఈ విషయమును నాగపూరు హైకోర్టువారు నిర్ధారణచేసిరి. మరేరాష్ట్రములో నుపు ఈ సమస్య యింత ఉద్ధృతంగా ఉత్పన్నము కాలేదు. బొంబాయి ప్రభుత్వమువారు యిందువిషయమై అవలంబించిన వైఖరి సవ్యమైనదిగాను, న్యాయమైనదిగాను వున్నది. బొంబాయి ప్రభుత్వమువారి అభిప్రాయము ననుసరించి 1941 సంవత్సరపు వోటర్ల జాబితానుండి పేరలుతీసివేసి పట్టికలను సవరింప వీలులేదు. ఈ సమస్యలో యిది ప్రధానవిషయము. ప్రస్తుత సవరణలకు 1941 సంవత్సరపు పట్టిక ఆధారభూతమైనదగుటచే జబకి యున్నవారి పేర్లను దానినుండి తొలగించుటకు యెవ్వరికిని అధికారములేదు. సవరణల పట్టికను తయారుచేయుట మాత్రమే తమ ఉద్దేశ్యముగాని పట్టికలను క్రమపద్ధతిలో మార్చుట తమ ఉద్దేశ్యము కాదని మద్రాసు ప్రభుత్వమువారు సెప్టెంబరు 28 తేదీని గావించిన ప్రకటనలో తెలిపియుండిరి. తమపేర్లు చేర్చవలసినవని కొందరు డిటెన్యూలు దరఖాస్తులు పెట్టినంత మాత్రమున స్థితిగతు లెంతమాత్రమును మారజాలవు. ముందు జాగ్రత్త విశేషముగా సుంకులవారమను ఉద్దేశ్యముతో వారు ధరఖాస్తులు పెట్టిరని తలపవలెను ప్రస్తుత పట్టికల నుండి వారిపేర్లను. యెంతమాత్రమూ తొలగింపబడలేదు. స్వస్థలమునకు తిరిగి వెళ్లు ఉద్దేశ్యమునకు సంబంధించిన సిద్ధాంతమునకు విపరీతార్థము కల్పించుటవల్ల ఈ వ్యవహారమంతయు అస్వాస్థ్యకరమైనది.

ప్రజలు తమ వోటింగు అధికారమును చలాయించు హక్కు ప్రజాసత్తాక ప్రభుత్వమునకుమ, స్వపరిపాలనమునకును సారభూతమై యున్నది. ఈ హక్కును మదరాసు ప్రభుత్వమువారు చేసినట్లు చులకన చేయరాదు. మద్రాసు ప్రభుత్వమువారు తమ పొరబాటును సవరించుకొంటురని ఆశించుచున్నాను.' (యు. ప్రె)

అనర్హత తొలగింప వలసినదని తాఖీదులు

లాహోరు, డిసెంబరు 2: రాజకీయ ఖైదీలు యెన్నికల సందర్భమున ఇండియా ప్రభుత్వమువారు రాష్ట్రీయ ప్రభుత్వములకు ఒక తాఖీదు పంపిరి. నామినేషను కాగితములు దాఖలుచేయుటకును అనుబంధ వోటర్ల జాబితా ప్రచురణమునకును మధ్య వ్యవధి చాల తక్కువగా నుండుటవల్ల కొందరి కేర్పడనున్న అనర్హతను తొలగించవలెనని దానిలో వారు సూచించినట్లు తెలియుచున్నది. యెన్నికల విషయమై అవలంబించు విధానమును ఉదారమైనదానినిగా చేయవలెననిగూడ వారు సూచించిరి. రాజకీయ నేరములకు రెండు సంవత్సరములు శిక్షపడినవారు యెన్నికలకు నిలువరాదను నిబంధనవల్ల కొంతమందికి లేర్పడిన ప్రతిబంధకము తొలగ వచ్చును పేపర్ ప్రభుత్వ ప్రకటన నుదరించి వోటర్ల పట్టికలలో గావింపబడుచున్న సూర్పులవల్ల వోటర్లసంఖ్య చాల హెచ్చును. 1935 సంవత్సరంలో 100 కి 14 వంతులుమాత్రము వోటర్లుగా నుండిరి. దీప్పుడు వారిసంఖ్య 100 కి 20 వంతులనని అనుకొనుచున్నారు.

ఆజాద్ హింద్ ఫౌజు విచారణలు ఆపివేయవలెను
శరత్‌బోసు ప్రకటనము

కలకత్తా, డిసెంబరు 2: ఆజాద్‌హింద్ ఫౌజువిషయములో ఇండియా గవర్నమెంటువారి ప్రకటనను గురించి శరత్‌చంద్రబోసు యీ విధముగా తన అభిప్రాయాన్ని వెల్లడించినాడు.

"గవర్నమెంటువారు ప్రజాభిప్రాయాన్ని మన్నించేటట్లుగా ఉంది. అయితే ఇరవై మొదలు యాభైమంది వరకున్నూ విచారణ చేయడానికి గవర్నమెంటువారు నిశ్చయించుటము భారతదేశ ప్రజాభిప్రాయముప్రకారము దయ చూపించినటు కాదు. ఆ. హిం. ఫౌజువారి తలమీద ఒక నెంట్రుకయినా కదలించరాదనేది హిందూ ప్రజాభిప్రాయము. సెప్టెంబరు మాసములో బొంబాయి విక్టోరియా టర్మినస్ ప్రాంతములో ఉపన్యసిస్తూ నేను ఈ విషయము చెప్పినాను. ఈ ఆ. హిం. ఫౌజువారందరున్నూ క్రూరముగా ప్రవర్తించినారని యే నాత్యయమీద పికిని ఇండియా గవర్నమెంటువారు ఛార్జిచేసినారో నాకు తెలియదు. యుద్ధసమయములో క్రూరకృత్యములు ఉంటూనే ఉంటవి, సివిలియన్ జనాభామీద ఆటంబాంబులు ప్రయోగించినవారు ఈనాడు క్రూరకృత్యములను గురించి మాట్లాడుతున్నారు. ఆజాద్ హింద్ ఫౌజువారు పాశ్చాత్య సామ్రాజ్యపద్ధతులను పాటించినారా లేదా అనేదే నాకు తెలిసినవిషయము. అట్లా అయినప్పటికిన్నీ ఆజాద్ హింద్ ఫౌజువారు క్రూరకృత్యాలు చేసినారని నమ్మకము చాలా కష్టము. అపరాధము మూడానూ, నాదేశస్థులను గురించి నాకు బాగా తెలుసును. అందులో స్వాతంత్ర్యము కోసము పోరాడే భారతీయులు క్రూరకృత్యాలు చేయరని నేను ఘట్టిగా చెప్పగలను. ఈ విషయము ఇండియా గవర్నమెంటువారు బాగా యోజించి ఇంత ఆలస్యము అయినప్పటికిన్నీ ఆజాద్ హింద్ ఫౌజువారిని విచారణకు పెట్టకుండా వదలివేయకము ఉచితము.

విద్యార్థులకు రాష్ట్రపతి హితబోధ

అలహాబాదు, డిసెంబరు 2: రాష్ట్రపతి అబుల్‌కలాంఆజాద్ వింధ్యాచలం నుండి నేను వచ్చారు. పండితనెహ్రూతో ఆనందభవనంలో విడిది దిగారు. ఈమధ్యాహ్నం ఆజాద్‌గారు అమృతబజారుపత్రికా కార్యాలయం చూచినప్పుడు అక్కడి పత్రికావారు సత్కారం చేశారు. అనంతరం ఆనంద భవనంలో నాయకు లిద్దరూ కలకత్తాలో తర్కించబోయే ముఖ్య విషయాలనుగూర్చి రెండుగంటలసేపు మాట్లాడుకున్నారని తెలుస్తున్నది. ఆనందభవనం మేడమీదనుండి విద్యార్థి సమూహానికి ఉపన్యసిస్తూ రాష్ట్రపతి వారి ఉత్సాహావేశాలను మెచ్చుకొని ముందు ముందు కాంగ్రెసు పిలిచినప్పటికి బలశక్తులన్నీ దట్టించుకోవలసిందని హితవు చెప్పారు.

కాంగ్రెస్ సమావేశాలు
6 స కార్యసంఘం
పార్లమెంటరీబోర్డు 4 స

కలకత్తా, డిసెంబరు 2: కాంగ్రెసు కార్యసంఘం ఆరోతారీఖు మధ్యాహ్నం సమావేశమౌతుంది. రాష్ట్రపతి వచ్చిన తరువాతనే సమావేశం ఆయనయింట్లో జరిగేది లేక మరెక్కడైనా జరిగేది నిశ్చయమౌతుంది. ఎన్నికప్రణాళిక ఆలోచించడము, ఆహింసా ఫౌజు సమితిని ఏర్పరచడము, ప్రస్తుత రాజకీయ పరిస్థితిని విచారించడము అనేది సభాకార్యక్రమంగా ఉంటుందని కాంగ్రెసు ప్రధానకార్యదర్శి కృపలానీగారు పత్రికలవారితో చెప్పారు. సభ మూడురోజులపాటు జరుగుతుంది. కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశ కర్త వల్లభాయి పటేలున్నూ, బోర్డు అధ్యక్షుడు రాష్ట్రపతి ఆజాదున్నూ లేవు వస్తారు. పార్లమెంటరీబోర్డు నాలుగవ తేదీ మధ్యాహ్నం సమావేశమౌతుంది. సభ్యులు, రాష్ట్రకాంగ్రెసు ప్రముఖులు ఒకొక్కరే వస్తున్నారు.

59 మంది ప్రముఖ జపాను నాయకుల ఎరెస్టు

టోకియో, డిసెంబరు 3: రాయిటర్ విలేఖరి జారస్మిత్ ఇలా వ్రాస్తున్నాడు:—

యుద్ధనేరస్థులుగా అనుమానితులైన 59 మంది ప్రముఖ జపాను నాయకులను ఎరెస్టు చేయవలసినదిగా నేటిరాత్రి జనరల్ డౌగ్లాస్ మెకార్థర్ ఉత్తరువులు జారీ చేశాడు.

కొచిన్‌చైనాలో ఫ్రెంచి విజయం
ఇండో చైనా పరిస్థితి

సైగాన్, డిసెంబరు 2: కొచిన్ చైనాలో (ఇండో చైనా) రాకపోకల సౌకర్యాలకు ప్రధాన కేంద్రస్థానమైన బన్మీథోట్ అనే పట్టణాన్ని ఒక ఫ్రెంచి దళం శనివారంనాడు పట్టుకున్నదని అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి చార్లెస్ గ్రూమిన్ తెలియజేస్తున్నాడు.

టాంకిన్ రాష్ట్రంలో అన్నామిస్ వర్గాలమధ్య జరిగిన కొత్త సంఘర్షణల ఫలితంగా అరవలే చిక్కులతో కూడివున్న ఇండో చైనా సమస్య మరీ జటిలంగా పరిణమించింది. ఇండో చైనా జాతీయ పక్షమైన వీట్‌మిన్‌కూ, (దీని నాయకుడు హోచి) డాంగ్‌మిన్ హోయ్ పక్షానికీ (ఇది చైనా జాతీయవాదులతో సంబంధం వున్నది) నవంబరు 12 వ తేదీ తర్వాత మరొక సంఘర్షణ జరిగినట్లు హనాయ్ నుంచి వస్తున్న వార్తలు తెలుపుతున్నవి.

టాంకిన్‌లోని చైనా సేనలు పరిస్థితిని చేయిజారి పోనివ్వడంలేదు; వారు రాజకీయ పక్షాల ఎడల నిష్పక్షపాతి ఖరిని అవలంబిస్తున్నారు.

సైగాన్‌లోని ఫ్రెంచివారు చెలామణిలో నుంచి కొన్ని రకాల కరెన్సీలను తొలగించిన కారణంగా కొత్త సంఘర్షణలు ఏర్పడినవి. ఈ సంఘర్షణలలో పోలీసువారు జోక్యం కలిగించుచున్నారు. 50 మంది మరణించడం గాయపడడం సంభవించింది.

సైగాన్‌కు 120 మైళ్లు ఆగ్నేయంగా వున్న లాంగ్-షూయెన్ అనే పట్టణంలో అన్నామిస్ జాతీయవాదులు ఒక కథలిక్ మిషన్ భవనాన్ని దగ్ధంచేశారు. దానిలో వున్న దిక్కులేని పిల్లలను, మత ప్రచారికలను ఖైదీలగా పట్టుకున్నారు. అన్నామిస్ ప్రచారికలను వదలివేసి, ఫ్రెంచి ప్రచారికలనే పట్టుకున్నారు.

దిక్కులేని అనామిస్ బాలబాలికలలో చాలామంది పసివారిని సజీవంగా దహనంచేసినట్లు తెలుస్తున్నవి. లాంగ్ షూయెన్‌లో ఆసుపత్రిని కూడా తగులపెట్టివేశారు.

బ్రిటన్‌ఎమెరికాల ఆర్థిక రాయబారాలు

వాషింగ్టన్, డిశంబరు 2: రాయిటర్ ఇలా తెలియజేస్తున్నాడు:

బ్రిటన్ ఎమెరికాను అడుగుతున్న అప్పువిషయమై లేపు సర్ ఎడ్వర్డ్ బ్రిడ్జెస్, విలియమ్ క్లేటన్‌లమధ్య చర్చలు ప్రారంభమాయెను. సర్ ఎడ్వర్డ్ బ్రిడ్జెసు బ్రిటిష్ ట్రెజరీకి శాశ్వత కార్యదర్శి; విలియమ్ క్లేటన్ ఎమెరికా ప్రాతినిధ్యానికి నాయకుడు.

సర్ ఎడ్వర్డ్ బ్రిడ్జెస్ లండన్‌నుంచి శనివారంరాత్రి వచ్చాడు; ఎమెరికా కోశ కార్యదర్శియైన ఫ్రెడరిక్ విన్సను అతని సహాయకుడైన హారీవైట్‌ను తేదీ తరులను బ్రిడ్జెసు నేడే కలుసుకుంటాడు. రాయబారాలు నిష్ఫలమయ్యేదీ జయప్రదమయ్యేదీ ఇవ్వ కొద్దిరోజుల్లోనే తేలిపోతుంది.

అవసరమైన విలంబంలేకుండా పని పూర్తిచేసుకొని రావడానికి గాను సూటిగా సర్ ఎడ్వర్డ్ బ్రిడ్జెస్ నే బ్రిటిషు ప్రభుత్వమువారు పంపియున్నారు. స్టెర్లింగు నిలువల సమస్యేగనక సంతృప్తికరంగా పరిష్కారమైతే, అప్పుమొత్తము మొదలైన ఇతర విషయాలు సులువుగానే తేలిపోతవని బ్రిటిషువారి అభిప్రాయము.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 3.

వేడుపెసర: (531 పౌండు బస్తా 1-4 ఎక్సు కొత్తగింగులు) క్రొత్తరకం మెడిసిపప్పు డిలివరీ 73 12-0 74 0 0 పేడు పెసగింజలు (ఇంగ్లీషు కొండ 500 పౌండు గంటి) 1-4 పెళ్ళకు పరం ఫ్రాంటలేదు ఎక్సుపెల్లర్ (పేర్పుటాక్సుతో సహా) రు. 185 0-0 పెంకాయ మూడు పౌండుకు 1-4 కొబ్బరి కాయలు (పిలోమరకం)

అనుపడము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లర్ పర్ ఇంగ్లీషు కొండి 500 పౌండుగంటలకి 195-0-0 పత్తెర: కాస్సు రు 50-14-10. 51-9 4.

బంగారు: పెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పదిరకము 1-4 (పల్లరకము) 58-8-0 పెట్టా బంగారు ఉండ 85 12-0. పీసు పెండి తుడుము 100-4 (రెడి) 137-0 ఔ ఉండ పెండి 1-4 1 6 6

నూలుదరలు

మదురమిల్సు:— 20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 11-5-0. 40 నెం. బూడిదరంగు (5 పౌ) 17-10-0. 60 నెం. బూడిదరంగు (5 పౌ) 18-12-0. 80 నెం. బూడిదరంగు(5పౌ) 24 12-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ రంగోడియా (10 పౌ) 12-0-6 40 నెం. బాదుడము (10 పౌ) 17-10-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-10-0. 60 నెం. కాలాపి మొదటిరకం (5పౌ) 18-12-0. 60 నెం. కాల్పిన (5పౌ) 18-12-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 24-12-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ.) రూ. 32-4-0

శ్రీ తమ్మినీడి ఆదినారాయణ మెమోరియల్ బాడ్‌మింటన్, టోర్నమెంట్సు, ఆచంట.
(Doubles and fives)

మదరాసు రాజధానియావత్తుకు

23-12-45 ప్రారంభము. 10-12-45 తేదిలోగా దరఖాస్తులు చేరవలెను.

డబుల్సుకు ఫీజు రు 4-0-0. Fives కు ఫీజు రు 8-0-0.

మదరాసు రాజధానిలోని అన్ని జిల్లాలకు బహుమతులు:—రు 300/- లు కిమ్మతు గల Rolling Cup యున్నూ, కప్పు ఒకటికి రు 25/-లు కిమ్మతుగల 5 కప్పులు winners కున్నూ, కప్పు ఒకటికి రు 15/-లు కిమ్మతుగల 5 కప్పులు Runners up కున్నూ, స్పెషల్ కప్పు ఒకటున్నూ, మరియు డబుల్సులో కప్పు ఒకటికి రు 25/-లు కిమ్మతు గల రెండు కప్పులు winners కున్నూ కప్పు ఒకటికి రు 15/- లు కిమ్మతు గల రెండు కప్పులు Runners up కున్నూ యివ్వబడును. భోజనవసతులు వగైరా ఉచితము. ఇట్లు,

ఆచంట. 22-11-45.
(1) తమ్మినీడి పట్టాభిశీతారామయ్య,
(2) నజ్జా వెంకట్రామయ్య,
జాయంటు సెక్రటరీలు.

మీ గొంతు

ఊపిరితిత్తులను కాపాడుడు

దగ్గు, పడిసెము, జలుబు, గొంతునొప్పి లేక శ్వాసనాళి ప్రదాహములవల మీరు బాధపడుచుండిన విషనివారక ఆఘ్రాణగుళికలు పెప్సు మీ బాధను అతిశీఘ్రముగా నివారణచేయును.

పెప్సు నోటియందుంచుకొనిన, దీనిలోని మందుప్రభావము గాలినిపీల్చివస్త్రపడ్డా ఊపిరితిత్తులలోనికి వ్యాపించును, ఈరీతిగా పెప్సు అంటువ్యాధులకు మూలకారణమగు క్రిములను నిర్మూలించును. గొంతుకు అడ్డుపడుచుండిన కఫమును తొలగించి, గొంతునొప్పి తగ్గించును. పెప్సు ఎదురుదొమ్ముకు, ఊపిరితిత్తులపరిరక్షణ చేకూర్చును.

పెప్సు గాజుసీసాలలో ప్యాకింగు చేయబడి, సీలు చేయబడును. కార్కు స్క్రూ ఉపయోగించు విధానంకూడా పంపబడును

ఏజెంట్లు:—
మెసర్సు దాదా & కో., పి. టి. మద్రాసు.

ఎల్లప్పుడు పెప్సు నేవింపుడు.

PEPS
విషనివారక ఆఘ్రాణ గుళికలు

రిత్తిం సిగరెట్లు

మందగమనమున ఫాక్సు ట్రాట్ నృత్యసమయములో బయల్వెడలు మనోహర గానమాధుర్యము కంటె రిత్తిం సిగరెట్లు యెక్కువ వుపశమనముగాను తృప్తిగాను వుండును. అనుపైన పొగాకులను నేర్పుతో మిశ్రమము చేసిన ఫలితము ఈ సిగరెట్లు పది సిగరెట్లు నాలుగు అణాలు.

GREENS' ADVTG. SER. (GT 250). GOLDEN TOBACCO CO., BOMBAY 24.

ఫ్యాక్టరీ: తిరువనాపల్లి. Tel: "VENKATESA"

ఒరిజినల్ వెంకటేశ డైమండ్సు
(మంచి కాంతి గలవి)

రిజిష్టర్డు ట్రేడ్ మార్కు
ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్సు
(నాణ్యమునకు పేరొందినవి)

షరాపు వర్తమానపర్చ ప్రతిబోటను దొరకును
రాష్ట్రములవినవగలు అర్డరును చేసి యివ్వబడును.

ప్రొప్రయిటరు: పి. నంబినాయుడు,
షరాపునిర్వహకులు, దిగ్విజయరు, తిరువనాపల్లి.

డాక్షిలైటికో పత్తులు

అన్నిరకముల ఛాంపిలను చాలకాలము గలవు. మంచి కాంతికి, చాలకాలం మన్నుటకు పేరుగాంచినవి

Radhakanto Doss & Sons Ltd,
211, Old China Bazar St, Calcutta.

ఒక అద్భుత సృష్టి

మ్యాజిక్ ఉంగరం

ఇది యింద్రజాల మహిమతో తయారు చేయబడినది. ఈ ఉంగరం ధరిస్తే అన్ని విషయాల్లో జయము పొందుతారు. దుష్ట గ్రహముల బాధవుండదు. దీనివల్ల యితరులు వశ్యులగుదురు. ప్రేమ, న్యాయము, వుద్యోగములలో జయము కలుగును. చాలధనము సంపాదించెదరు ఇది అంగరక్షగా పని చేయును. ఒకసారి వాడియాచి దీని అద్భుత ఫలితములను మొదటి రాత్రికే చూడుడు.

ధర రు. 2-4-0, పోస్టేజి అ. 12 లు.

7 (2-102)

Prof. J. P. GUPTA,
Beet No. 39, LAHORE.

ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు)

ఒకసారి అదిమి గుండ్లను ప్రేల్చును. డాంగలు. క్రూర మృగముల దారి నుండి తప్పించుకొనవచ్చును. లైసెన్సు అవసరంలేదు. గుండ్లతో ఖరీదు రు 8 లు. ముందిరకము రు 12/- పోస్టేజి ప్యాకింగు రు. 1/4/-. ప్రతి అర్డరుతోను ఒక బొమ్మ పేర గడియారం ఉచితం. కాలులు యింగ్లీషులో వ్రాయుడు.

CALCUTTA WATCH CO. (Sec 396A)
Post Box No. 12203 Calcutta

మదనకామేశ్వర లేహ్యం

ఇది రక్తవృద్ధినిచేయు విలువ గల వస్తువుల తయారు చేయబడినది. మేహములు, నిక్కాక, నిస్సత్తువ, శుక్లస్వప్నము, అతిమూత్రము మొదలగు వాటిని అణచి, మంచిదిండమును వీర్యవటుత్వము కలిగించుటలో అద్భుతమయినది. అనేక నర్టిపికేట్లు గలవు. 2 డబ్బీలు వాడును.

20 తులములు డబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము.

పి. శి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

అదనపు పన్ను

బళ్లారి కౌన్సిలు తీర్మానం

బళ్ళారి, నవంబరు 29: డి. ఏ. రవూఫ్ (చైర్మన్) గారి అధ్యక్షతను నిన్న పురపాలకసమావేశం జరిగింది. యుద్ధకాలమందు విధింపబడిన అదనపు పన్నులు, ఇ. పి. టి; ఇన్‌కంటాక్సు సర్‌ఛార్జీలను వెంటనే తొలగించి, పరిశ్రమలను 'నెమ్మది కాలము'లోపలే యథారీతి నడుచునట్లు చేయాలని సర్కారువారిని కోరు తూ తీర్మానించబడింది. కంటోన్మెంటు రైల్వే స్టేషనును మళ్లీ ఉంచాలి. కుడితినిస్టేషనులో రాత్రిపోయే రైలును ఆగట్టుచేయాలి అని తీర్మానించారు.

సినిమా పద్ధతిలో నరములకు గ్రంథులకు తోడ్పడుడు

హాలీవుడ్‌లో సినిమాతారలు రాత్రింబగళ్లు అనితంగా శ్రమపడవలసివస్తుంది. పేరొందిన సినిమాతారల చికిత్సకు ఔషధమును నిర్ణయించుటలో ఒక క్యాలిఫోర్నియా వైద్యుడు, నరములకు బలము చేకూర్చుటకు, కాలత్రస్తులు పట్టించుటకు, జవసత్వములు చేకూర్చుటకు, గ్రంథులను పోషించుటకు, యీవిధంగా హాయిగా నిద్రపట్టించి, శక్తి, బలము సుఖజీవితము కలుగజేయుటకుగాను, మిక్కిలి కేంద్రీకరింపబడిన 9 సారముల మిశ్రమమును కనిపెట్టుటయందు కృతకృత్యుడయ్యెను. అవసరమైన యీ క్రొత్త మిశ్రమము యిపుడు యీ దేశమునకు దిగుమతి చేయబడి బ్యురాయిడ్సు అనుపేరున కెమిస్టులందరివద్దను దొరుకుచున్నది. ఇది గ్యారంటీగా పనిచేయును. మీకు తృప్తిగా పనిచేసే గుణమిచ్చునియెడల ఖాళీ ప్యాకెటును పంపినచో మీకు మందుఖరీదు తిరిగి నాపసయిచ్చే గ్యారంటీతో యిది అమ్మబడుచున్నవి. నేడే మీ కెమిస్టును బ్యురాయిడ్సు అడుగుడు. గ్యారంటీ మీకు భద్రముగా వుండగలదు.

Buroids బ్యురాయిడ్సు — బరువు హెచ్చుటకు

"ఆంధ్రపత్రిక" నిధి

ఇంతవరకూ వసూళ్లు-- రు. 35,882-4-10

తుపాను బాధితులకు సహాయము చేయండి

గుంటూరు. కృష్ణా, ఉభయగోదావరి విశాఖపట్నం జిల్లాలు తుపానువలన నష్టపడినవి. ప్రతివారూ తమ శక్తికొద్దీ వెంటనే సహాయము చేయాలి.

తుపానుబాధితుల సహాయనిధిని 'ఆంధ్రపత్రిక' ఏర్పరచినది.

ఈ నిధికివచ్చిన మొత్తములు కేంద్రసంఘమునకు పంపబడును.

విరాళములు పంపువారు "తుపాను బాధితుల సహాయనిధి" అని ఆంధ్రపత్రిక కార్యాలయం, రంబుచెట్టివీధి మద్రాసుకు మనియార్డరుద్వారాగాని చెక్కుద్వారాగాని పంపవచ్చును.

డిసెంబరు 1-3 వ తేదీ వచ్చిన మొత్తములు:

తెనాలి పూర్ణిమా నాట్యమండలి వ్యవస్థాపకులు శ్రీమతి పూర్ణిమగారు బెజవాడలో ఈనెల 1-వ తేదిన 'రాణీప్రమీల' నాటకమును ప్రదర్శించి ప్రథమ దఫాగా ఇచ్చిన విరాళము. (డి. ఎస్. నారాయణ అండు కంపెనీవారి విరాళము నూటపదహార్లు ఈ మొత్తంలో చేర్చబడినది.)	3,449- 0-0
మద్రాసు ఆంధ్రనాట్యభారతి కార్యదర్శి డాక్టర్ ఎ. రాఘవరావు గారి ద్వారా గత 24 వ తేదీ నాటకప్రదర్శనం వసూలు	802- 0-0
సింగ్‌భూమ్‌జిల్లా ఈస్టుకోస్టు సైక్లోన్ రిలీఫ్ కమిటీవారు బందరులో అ. భా. చరఖాసంఘ హరిజనుల పాకల నిర్మాణార్థము డా॥ పట్టాభిసీతారామయ్యగారి కివ్వబడినదిగా పంపినది.	500- 0-0
పర్లాకిమిడి నివాసులు శ్రీ కోరాడ చంద్రశేఖరరావు బి. ఏ. ద్వారా	50- 0-0
గుంతకల్లు ఎం. ఎస్. ఎం. ఆర్., డి. టి. యస్. టి. & డి. ఇ. క్లార్కులు	44-12-0
డిసెంబరు 1-వ తారీఖు యితరవసూళ్లు	258- 8-0
మొత్తం రు.	5104-4-0
కేంద్రసంఘకార్యదర్శి సూచనలననుసరించి జిల్లాసంఘాలకు పంపినది	15300-0-0
మావద్ద నిలవఉన్న మొత్తం	15,478-0-10
మొత్తం రు.	35,882-4-10

3 తా. వరకు వచ్చిన వసూళ్లు 258-8-0 వివరాలు.

శ్రీయుతులు యం. లక్ష్మీనారాయణ శెట్టి మద్రాసు 5, శ్రీ సరస్వతీ స్టోర్సు దేవనకొండ 5, నా. రామయ్య అండ్ బసవయ్య 1, స. నరసప్ప 1, వ. వెంకటస్వామి 1, స. నాగప్పయ్య 1, వ. వెంకట్రామయ్య 1, చి. నాగప్ప 1, సి. చెన్నయ్య 1, మే. నరసింగప్ప 1, బ. నాగప్ప 1, మ. లక్ష్మమ్మ 1, వె. వీరయ్య 1, దేవనకొండ సెంటర్ టీచర్సు సంఘం 3-8, దేవనకొండ పోలీసుస్టేషన్ స్టాఫ్ 2-2, యస్. వెంకట్రాముడు 1, యస్. సోమప్ప 1, పో. నాగిరెడ్డి 1, ఈ తిమ్మప్ప 1, జం. వీరయ్య 1, యస్. గిద్దయ్య ద్వారా చిల్లర మొత్తం 7-6, య. రామమూర్తి 2-8, బి. యస్. నారాయణ 2, ఎ. సి. బిస్వాస్ 2, డి. సూర్యారావు 2, జె. కస్తూరి రంగయ్య 1, యస్. కృష్ణమూర్తి 1, యస్. రామచందర్ 1, యం. ఆర్. మూర్తి ద్వారా యితర వసూళ్లు 3-12, కా. సుబ్బయ్య సంద్యాల 1-8, పి. శ్రీరాములు 2, బి. బాలాజీ సింగు 1, యం. వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి 1, యస్. బాలన్న 2, జే. రామాచారి 1, ఎ. వి. అప్పారావు 1, మిస్టరు అండ్ మిసెస్ జేమ్సు 1, యం. ఆంజనేయులు 1, గోపాలకృష్ణశాస్త్రి 1, ఆర్. బి. హనుమయ్య 1, ఆర్యభవన్ హోటల్ 1, బి. శంకరప్ప 2, ఇతర మొత్తాలు 0-12-0 క. వెంకటరత్నం 10, దా. సామ్రాజ్య లక్ష్మమ్మ 10, జి. యల్లయ్య సంద్యాల 10,

శ్రీ పాగాల బాలప్ప 5, కాశెట్టి రంగప్ప అండు సన్సు 5, వి. సుబ్బరావు 5, కె. పి. నారాయణప్ప శెట్టి అండు బ్రదర్సు 5, వై. మోచ్. సంజీవరావు 3, పి. శ్రీనివాసులు 3, జూటూరు నారప్ప 2, కలివలి వెంకటనారప్ప 2, కోటి రామలింగయ్య శెట్టి 1, మోహన్ అండు కంపెనీవారు 2, జుజారి నాగప్ప 1.

కోదండ రామవిలాస్ వారు 5, సెంట్రల్ ప్రగడ సూర్యప్రకాశరావు 5, మైలవరపు వెంకయ్య 5, కలవా నాగభూషణం 5, మైలవరపు బాపనయ్య 4, పిల్లాపి రుద్రయ్య అండు సన్సు 3. వాసంశెట్టి వీరన్న అండు బ్రదర్సు 3, ఉదయగిరి వీరయ్య 2, శేషు. మగ్గాజుల పార్శిమల్లు 2, శేషు గాళిరాముబోధి 2, శేషు ఓరుమల్లు జూబాజి 2, దేవనశెట్టి సూర్యనారాయణ 2, తోట సూర్యం 2, యిన్నమూరివెంకయ్య 2, శేషు తారాజి కీసుచెందు 2, మైలవరపు వెంకయ్య 2, మైలవరపు వెంకటేశ్వర్లు 2, శేషు చుర్నీలాలు 1, పత్రికేపాద్రి రావుగార్లు 1.

యస్. శరణపిళ్లై, త్యాగరుర్లు 4, రాధాకృష్ణ రైస్ అండ్ గ్రౌండ్‌నట్ మిల్లు వసంతవాడ 10, కొ. రెడ్డయ్య గుప్త, చీరాల 5, ప్రెసిడెంట్ రిలీఫ్ రిక్రియేషన్ క్లబ్ 15, రావ్ సాహెబ్ జి. జోగిరాజు గారు 10, యస్. చిన్నదస్తగిరి, జి. సుబ్బన్న 5, దేవరశెట్టి ఆదినారాయణ 3 మండి రెడ్డెల పుల్లన్న 1, తిరిపేలరెడ్డి 1 మూడేకుల రెంచన్న 1, భూమిరెడ్డి వెంకటరెడ్డి 1, తొండలదిన్నె అగస్త్యులు 1, ఉప్పర కొండన్న 1, వడ్లపళర్దీను 1, నాగముని 1, ఎల్లారెడ్డి 1, టి. నారాయణరావు 1, కౌటంబీరన్న 1, ప్యాపలి సుబ్బరాయుడు 1, శీలాసుబ్బన్న 1, పాతకోట సుబ్బారెడ్డి 1, పాతకోట చిన్న సుబ్బారెడ్డి 1, వడ్లి అబ్దుల్ రసూల్ సాబు 1 మూడేకుల చౌసేక్ సాబు 1, కాశీశాస్త్రి సుబ్బన్న 1, దేవరశెట్టి మునయ్య 1.

తుపాన్ బాధితులకు పూర్ణిమా నాట్యమండలి సహాయం

బెజవాడలో 'రాణీప్రమీల' నాటకప్రదర్శనం

డా॥ పట్టాభిగారి అధ్యక్షత

బెజవాడ, డిసెంబరు 2: నిన్నరాత్రి శ్రీ దుర్గాకళామందిరంలో తుపానుబాధితుల సహాయార్థమై అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సభ్యులు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి అధ్యక్షతను, తెనాలి శ్రీ పూర్ణిమా నాట్యమండలివారు 'రాణీప్రమీల' నాటకమును ప్రదర్శించారు. 4185 రూపాయల విలువ టిక్కట్లు అమ్ముడుపోయాయి శ్రీ పూర్ణిమా నాట్యమండలి వ్యవస్థాపకురాలు శ్రీమతి పూర్ణిమ ఇంతవరకూ చేతికి అందిన మొత్తమును పంతులుగారికి సమర్పిస్తూ ఇలా చెప్పారు. "అధ్యక్షులవారికి సదస్యులకు నమస్కారము. ఈ నాటకప్రదర్శనము నకు శ్రీ శంభుప్రసాద్ గారు అర్థ తీసుకోకుండా దుర్గాకళామందిరము ఇచ్చి మమ్మల్ని ప్రోత్సహించారు. ప్రదర్శనములో పాల్గొంటున్న నటీనటులు డబ్బుతీసుకోవడము లేదు. వల్లపల్లి సంస్థానాధీశులు సూచనలు సౌకర్యాలు ఏర్పాటుచేశారు. వారికి మా కృతజ్ఞత. డి. యస్. నారాయణ అండ్ కంపెనివారు నూటపదహారుప్రత్యేక విరాళం ఇచ్చారు. వారికి మా వందనాలు. శ్రీ శంభుప్రసాద్ గారికి గురువులు, ఆంధ్రదేశానికి గురుత్వము వహిస్తున్న శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు ఈ ప్రదర్శనము నకు అధ్యక్షత వహించుట మా అదృష్టము. పంతులుగారు అధ్యక్షత వహించడంవల్ల తుపానుబాధితులకు మేము చేకూరుద్దామనుకొన్న మొత్తంకంటె అధిక మొత్తాన్ని చేకూర్చగలగుతున్నాము.

మేము తలచుకున్న ఈ ఉద్యమానికి అన్ని విధాలా ఈపట్టణపు పౌరముఖ్యులు సహకారం చేశారు. వారందరికీ మా కృతజ్ఞతా పూర్వక వందనాలు,

తుపాను బాధితులకు సహాయార్థము 'ఆంధ్రపత్రిక' ద్వారా నిధిని ఏర్పాటు చేసి, విశ్వదాత కళా ప్రపూర్ణ, దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు జీవించియుండని కోరతీర్చారు శ్రీ శంభుప్రసాద్ గారు.

ఈక్షణంవరకు వసూలైన మొత్తం రు. 3449-0-0. ఇంకనూ వసూలు కావలిసిన మొత్తం రు. 736-0-0, మొత్తం రు. 4185-0-0. ఈ మొత్తములో సగము బెజవాడ పట్టణములోని తుపాను బాధితులకు ఇప్పించవలసినదని అధ్యక్షులవారిని ప్రార్థిస్తూ, ఆంధ్రపత్రికాధిపతులు శ్రీ శంభుప్రసాద్ గారికి దీవెనలతో ఇమ్మని అధ్యక్షులవారికి అందచేస్తున్నాను. శ్రీ శంభుప్రసాద్ గారు, అధ్యక్షులవారు వెయ్యి కాలాలు పాటు వర్ధిల్లాలని మా యిల వేల్పులకు మ్రొక్కుకుంటాము."

శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు శ్రీమతి పూర్ణిమ ఇచ్చిన విరాళమును స్వీకరిస్తూ ఇలా అన్నారు-"యీ వైశంవత్సరములైంది నేను నాటకం చూచి. ఈనాడు కొందరి మిత్రుల ప్రోత్సాహంవల్ల, నేనధ్యక్షత వహిస్తే ద్రవ్యార్జనచేయగలం అంటే, నేనాత్మనంచన చేసుకొని వచ్చాను. నేనధ్యక్షత వహించడంవల్ల ఇంతద్రవ్యం రాలేదు, బహుశా నావల్ల

శ్రీ పూర్ణిమా నాట్యమండలి వ్యవస్థాపకురాలు శ్రీమతి పూర్ణిమ. తుపాను బాధితులయెడ సానుభూతితో, వారి సహాయార్థమై తన నాట్యమండలి ప్రదర్శించిన 'రాణీ ప్రమీల' నాటకంలో 'ప్రమీల' భూమికనుకేంద్ర ప్రశంసనీయంగానటించారు.

తిట్టిందేమోకూడాను. కేవలం శ్రీపూర్ణిమా నాట్యమండలివారి కళాకౌశల్యం వల్లనే యింతే ద్రవ్యం వచ్చింది. ఇక్కడికి వచ్చినందులకు నేను సంతోషించను, నేను పగవను. వారు శంభుప్రసాద్‌కీ, ఇతరులకూ కృతజ్ఞులమని చెప్పారు. శంభుప్రసాదూ నాట్యమండలివారూ అంతా మనసంఘంలోనివారే కాబట్టి ఒకరికొకరు ఇలా సహాయం చేసుకోడం సహజం - యెవరికీ కృతజ్ఞత అవసరం లేదు."

శ్రీ చల్లపల్లి రాజావారు స్వయముగా రాజాలనందున ఇట్టి మహాత్కార్యము చేసిన శ్రీమతి పూర్ణిమకు ఒక రజతపాత్రను బహుమానం పంపారు. శ్రీ రాజాగారి తరపున పట్టాభి సీతారామయ్య పంతులుగారు శ్రీమతి పూర్ణిమకు శ్రీ రాజాగారు పంపిన రజతపాత్రను బహూకరించారు.

దూది నూళ్లు

5,00,000 కండెలు — గట్టితనమునకు, నమ్మకమునకు యెక్కువ పరీక్ష — 80 నెంబరు వరకు.

చేయబడి మధుర మిల్సు నూళ్లు. వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి.

మధురమిల్సు కంపెనీ లిమిటెడ్.

మిల్లులు

మధుర, ట్యూటికొరిన్, అంబాసముద్రము

మేము సప్లయి చేయునవి

నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.
మేము నేత నేయము.

మా ప్రత్యేకతలు:

ఒంటినూలు - జంట నూళ్లు - చీజ్ యారన్సు
పడుగునూలు - కోఆయారన్ - కార్డుయారన్
కోంబ్డుయారన్సు - వగైరా.

మేనేజర్సు:

మెసర్సు ఏ. అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్,
మధుర.

కంట్రోలు ధరపైన

EVEREADY
TRADE-MARK

ఎవరెడి సెల్లు మరియు బ్యాటరీలు

చిల్లర దరవారికి దోకు దరలు:—	నెంబర్లు 950, 935, మరియు 712		నెం. 703
	ఒక గ్రోసువకు	రూ. 31-8-0	100ముక్కలకు రూ. 70-0-0.
కలకత్తా, బొంబాయి, మద్రాసు, కొచిన్, ఢిల్లీ మరియు కరాచీ			
ఉండు కొనువారికి చిల్లర దరలు.	ఒక్కొక్కటి	రూ. 0-4-6	రూ. 0-14-6.
వేడు చోట్లయందు చిల్లర దరలు	..	రూ. 0-5-0	రూ. 0-15-0.

కలకత్తా, బొంబాయి, మద్రాసు, కొచిన్, ఢిల్లీ మరియు కరాచీ తప్ప ఇతర చిరిలో హోల్ సేల్ డీలర్లుపైన తెలిపిన దోకు దరకు రైల్వేఛార్జి, ఉర్దివల్‌టాక్సు, జేబు, ఆక్ట్రాయ్ దాన్లు చేర్చవచ్చును.

హెచ్చుగా వెల్లింబవద్దు

NATIONAL CARBON COMPANY, (INDIA) LIMITED
CALCUTTA • BOMBAY • MADRAS • COCHIN • DELHI AND KARACHI.

క్రొత్త స్టాకు వచ్చినది



కెమెరా రు. 5-12/- మాత్రమే

స్టాకు మితంగా వున్నది. ఆలాభంగము నొందకుండ ఇపుడే ఆర్డరు ఇవ్వండి. కన్ను మూసి, తెరచునంతలో యిది ఫోటోలను తీయును. ఇబ్బంది లేకుండ. ప్రారంభకులు, తెలిసినవారు వాడవచ్చును. కెమెరాతోనే ఫోటోలన్నీ తీయును. దీనిభాగాలన్నీ మేలయిన పరికరములలో చేయబడినవి.



ఈ కెమెరా కొని వినోదింపుడు. ధనము ఆర్జించుడు. మీకు నచ్చకపోతే డబ్బు వాపసు. ఒరిజినల్ బాక్సు కెమేరా, ఫిలిం, కార్డులు; కెమికల్సు సులభమైన వైర్కెనులతో సహా రు 5-12/- స్పెషల్‌రకము రు. 7-4/- యెక్స్‌ట్రా స్పెషల్ క్వాలిటి నెం. 444 రు. 11-4/- పోర్టింగు రు. 15/- ప్యాకింగుపోస్టేజి రు. 1/- అదనము. 'పిలోన్', లేన్ పోస్టాఫీసునుండి ఆర్డర్లకు. పూర్తిసొమ్ము ముందు పంపాలి. 6 (2-30)

IMPERIAL COMMERCIAL CO., Chranjitpura (A.P.M.) Jullunder City.

శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను వుంచుతుంది.

బిడ్డలకు కూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి-కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కం పౌడరు

CUTICURA TALCUM POWDER

ఏడురోజులలో ఆశ్చర్యకరంగా నవయౌవనం ప్రాప్తిస్తుంది. అయితే యీ ఏడు రోజులలోను అతిజాగ్రతగా నిగ్రహంతో వుండకపోతే, మందులోని మహిమ వ్యర్థం అౌతుంది. మొదటిరోజునే మీకు అద్భుతఫలితం కనిపిస్తుంది. మీరు దాన్ని భద్రపరుచుకుంటె, కొన్ని సంవత్సరాలవరకు యౌవనోత్సాహాలలో ఏలోపమూ కలగదు. ఇవి రెండు మందులు. వీటికి "రిజువెన్" అని పేరు. మందు మొదటి మోతాదే అద్భుతంగా పనిచేసి, సంపూర్ణమైన మార్పుకలుగుతున్నదా అనిపిస్తుంది.

మొదటిరోజునుంచే, యీ ఔషధగుణం ఆశ్చర్యకరంగా పొంగుతారు. ఎర్రని, స్వచ్ఛమైన రక్తం శరీరమంతటా ప్రవహించి, నూతనోత్సాహం, బలం కలుగుతవి. ఈ ఔషధం ఆరోగ్యవంతులుసేవిస్తే, నిరకాలం తమయౌవనం నిలుపుకోగలుగుతారు

పూర్తికోర్సుకు మందు వెల రు. 5. పోస్టేజి 11 అణాలు అదనం.

ఈమందు ఆత్మనిగ్రహం సంపూర్ణంగా పాలిస్తామని వాగ్దానం చేసినవారికే పంపబడుతుంది. వివరములకు,

AKSIRI DAWAKHANA, (A. M.)
Kalan Mahal P. B. 41, DELHI.



రోజూ జరిగేదే —అయిన చిత్రమే

తత్వశాస్త్ర ప్రారంభదశలో గ్రుడ్డు జీవచిహ్నంగా పరిగణింపబడేది. పెంకులో జీవకణుపుంటుంది. బలము, ఆకారము యివ్వటాని కవసరమైన ఆహారములన్నిటినీ ప్రకృతిమండి సేకరించుకుంటుంది. కాబట్టి ఆహారంగా గ్రుడ్డు పుష్టికరమై సంపూర్ణమైనది. బియ్యంలో మాంసకృత్తులు లేవు. బియ్యం ముఖ్యాహారంగావున్న ప్రదేశములందెల్లా మాంసకృత్తుల లోపము నివారించుటకు భారతదేశమున మనము గ్రుడ్లు యెక్కువగా వాడుకొనవలెను.

సంవత్సరము పొడుగునా గ్రుడ్లు సప్లయికి అవసరం వుంటుంది. కాబట్టి గ్రుడ్ల విక్రయం వ్యవసాయదారులకు నిశ్చయమైన ఆదాయం ఇస్తుంది. ఈమధ్యవచ్చినకోడి సంవత్సరంలో సుమారు 40 మొదలు 50 వరకు గ్రుడ్లను పెడుతుంది. కోళ్ల పెంపకమునకు ఖర్చు చాలా తక్కువ అవుతుంది.

అయితే గ్రుడ్లు పెసుసైనవి. వాటిని సంబాళించడం మిక్కిలి కష్టము. ఈ రోజుల్లో పగిలి కాని, వేడిగాలికి చెడిగాని నూటికి 25 గ్రుడ్లు పనికిరాకుండపోతవి. ఇంత అపరిమితమైన నష్టములేక గ్రుడ్లు భద్రంగాను, శీఘ్రంగాను మార్కెటుకు చేర్చటానికి యెప్పటికి పనికివచ్చే నున్నని రోడ్లు అవసరమైన రవాణా సాధనములు.

ఎక్కువరోడ్లు వేయుట అను పేరైన పైరుపంట అలా పండించుటకు అర్హతవారికే ప్రత్యేకం పంపబడినది

మంచిరోడ్లు దేశాభ్యుదయమునకు మార్గములు.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Chambu Chetty Street, G. T. Madras.